అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి : మంత్రి శ్రీనివాస్ గౌడ్



మహబూబ్ నగర్: నియోజకవర్గంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, నిధులు మంజూరై ప్రారంభం కానీ పనులన్నింటిని వెంటనే ప్రారంభించాలన్నారు. నియోజకవర్గంలో కొత్తగా చేపట్టాల్సిన పనులను అధికారులు యుద్ధ ప్రాతిపదికన ప్రతిపా దనలు పంపించాలని ఆదేశించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని తన క్యాంప్ కార్యాలయంలో అధికా రులతో సమీక్ష నిర్వ హించారు. నియోజకవర్గ అభివృద్ధి నిధులు ప్రత్యేక అభివృద్ధి నిధులకు సం బంధించి పనులవారీగా ఆయన అధికారులతో సమీక్షించారు. పనుల ఆలస్యంపై మంత్రి మం డ లాల వారీగా వివరాలు తీసుకున్నారు. ఇంతవరకే నిధులు మంజూరై ప్రారంభం కానీ పను లను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. కొత్తగా చేపట్టాల్సిన పనుల వివరాల జాబితా ప్రతిపాదనలు వెంటనే పంపాలన్నారు. పనులన్నింటినీ వేగంగా, నాణ్య తతో చేపట్టాలన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్, ముఖ్య ప్రణాళిక అధికారి దశరథ్, ఎంపీడీవోలు ధనుంజయ, జ్యోతి, డీఈ విష్ణు, ఇంజనీర్లు పాల్గొన్నారు.

నవతెలంగాణ మహబూబ్‌నగర్

1 | గురువారం 25 మే 2023

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



హన్వాడ: మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం వద్ద సీఎం కేసీఆర్, మంత్రి వి శ్రీనివాస్ గౌడ్, పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చిత్రపటాలకు బుధ వారం పంచాయతీ కార్యదర్శులు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శుల క్రమబద్ధీకరణ చేయాలని తీసుకున్న నిర్ణయాన్ని హర్షం వ్యక్తం చేస్తూ క్షీరాభి షేకం చేశారు. అలాగే మండల పరిషత్ అధ్యక్షుడు బాలరాజ్, ఎంపీడీవో ధనంజయగౌడ్, వెంకటరెడ్డికు పూలమాల శాలువాలతో ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వామ్మో.. జూన్

- వచ్చేనెల 12 నుంచి ప్రారంభం కానున్న పాఠశాలలు
- ఫీజుల మోతతో తల్లిదండ్రుల పరేషాన్
- తరగతి ఏదైనా ఫీజులు వేలల్లోనే
- నియంత్రణ చేయకపోతే సామాన్యులకు ఇబ్బందులు తప్పవు

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

జూన్ వస్తోందంటే చాలు జిల్లా ప్రజలు వణికిపోతారు. వచ్చే నెల 12 నుంచి పాఠశాలలు తిరిగి ప్రారంభం కానున్నాయి. తమ పిల్లలను ప్రైవేట్ బడికి పంపించాలంటే వేలకు వేలు ఫీజులు చెల్లించాలి. తరగతి ఏదైనా ఫీజులు మాత్రం వేలల్లో ఉంటున్నాయి. బడి ఫీజులు, బట్టలు, పుస్తకాలు, మెస్‌చార్జీలు, రవాణా ఖర్చులు తడిసి మోపెడవుతున్నాయి. జిల్లాలో కార్పొరేట్ స్థాయిలో నిర్వహించే పాఠశాలలు డీఈవో నియంత్రణ చేయడం లేదు. మాకు మంత్రులు, ఎమ్మెల్యే, ప్రభుత్వ అండదండలు ఉన్నాయంటూ.. అధికారులనే బెదిరిస్తున్నారు. ఇప్పటికైనా విద్యావిభాగంలో కార్పొరేట్ బడులకు నియంత్రణ చేపట్టాలని విద్యార్థి సంఘం నాయకులు కోరుతున్నారు. మరో పాతిక రోజుల్లో బడులు మొదలు కానున్నాయి. నేషనల్, అంతర్జాతీయ, ఇంగ్లీష్ మీడియం పేరుతో జిల్లాలో వివిధ పాఠశాలలు నడిపిస్తున్నాయి. గతంలో జిల్లా కేంద్రంలోనే జాతీయ స్థాయి పాఠశాలు ఉండేవి. ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. మండలాల పరిధిలోనూ... ఇంగ్లీష్ మీడియంను బోధించే ప్రైవేట్ పాఠశాలలు వచ్చాయి. శ్రీచైతన్య, కృష్ణవేణితో పాటు స్థానిక పాఠశాలలు వచ్చాయి. ఇక్కడ ఇంగ్లీష్ బోధన పేరుతో విద్యార్థుల చేత ఫీజులను ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. ఒకటో తరగతికి రూ. ఐదు 25 వేల వరకు ఫీజులు ఉన్నాయి. ఇక రెండు, మూడు ఇలా పాఠశాల పెరిగినా కొద్ది ఫీజులు పెరుగుతాయి. పదివరకు వచ్చేసరికి లక్ష వరకు ఫీజు చెల్లించాల్సి ఉంది. ప్రభుత్వ పాఠశాలాలో నాణ్యమైన విద్య అందదన్న కారణంతో ప్రైవేట్ బడుల్లో చేర్చి ఇల్లు గుల్ల చేసుకుంటున్నారు. ఫీజులే కాదు పాఠశాల డ్రెస్ లు, మెస్, రవాణా, షూస్, టై, పుస్తకాలు ఇలా వివిధ రకాలుగా డబ్బులు వసూ లు చేస్తున్నారు. ఏడాదికి ఒక్కో విద్యార్థి నుంచి లక్ష దాకా వసూలు చేస్తున్నారు. ఇప్పటికైనా విద్యార్థుల నుంచి బలవంతంగా ఫీజులు వసూలు చేసే విధానానికి స్వస్తి పలికేలా చర్యలు తీసుకోవాల్సి ఉంది. పదితోపాటు ఇంటర్, డిగ్రీతోపాటు ఇంజనీరింగ్, మెడిసన్, డిప్లొమా, సాంకేతిక విద్య నభ్యసించే వారిపై ఏడాదికి ఐదు నుంచి పదిలక్షల దాకా ఖర్చు అవుతోంది. అందుకే జూన్ నెల ప్రారంభమైందంటే చాలు గుండెల్లో గుబులు రేకెత్తించినట్టుగా ఉంటుంది. పాల మూరు లాంటి వెనకబడిన జిల్లాల్లో ఫీజులు సైతం తక్కువగా ఉండాలని నిబంధ నలు ఉన్నాయి. ఇక జిల్లా కేంద్రంతోపాటు గ్రామీణ ప్రాంతాలలో ఉండే పాఠశా లలకు అదేస్థాయిలో ఫీజులు ఉండాలి. ఈ నిబంధనలేవి అమలులో లేవు. అధిక ఫీజుల విషయమైన పాఠశాలల్లో అడిగినా యాజమాన్యం హైదరాబాద్‌లో ఉండ టంతో మనకు సమాధానం దొరకదు. అధిక ఫీజులు వసూలు చేసే పాఠశాలలు, కళాశాలల గుర్తింపు రద్దు చేసి ఆదుకోవాలని విద్యార్థి సంఘాలు కోరుతున్నారు.



ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలి



కార్పొరేట్ స్థాయిలో విద్య అంటూ ఫీజులను విచ్చల విడిగా వసూలు చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో అక్కడి ఆర్థిక పరిస్థితులను బట్టి ఫీజులు వసూలు చేయాల్సి ఉంది. కాని ఆ నిబంధనలేవి అమలు కావడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆర్థిక పరిస్థితిని బట్టి ఫీజులు వసూలు చేసేలా చర్యలు తీసుకోవాలి.

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్, మహబూబ్‌నగర్

పీపుల్స్ మార్చ్ బహిరంగ సభను విజయవంతం చేయండి

- పీసీసీ ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే మల్లురవి



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరకుండా ప్రజాప్రతినిధులు అధికారులు దళారుల మారి అవినీతి చేస్తున్నారని పీసీసీ ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే మల్లురవి, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెరుకు సుధాకర్ ఆరోపించారు. బుధవారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. పీపుల్స్ మార్చ్ పాదయాత్ర నిర్వహిస్తున్నారని అందులో భాగంగానే గురువారం సాయంత్రం జడ్చర్ల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో జరిగే భారీ బహిరంగ సభకు జిల్లాలోని కాంగ్రెస్ శ్రేణులు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొనాలని వారు పిలుపు నిచ్చారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా హిమాచల్ ప్రదేశ్ ముఖ్య మంత్రి సుఖ్విందర్ సింగ్ సుక్కు, ఏఐసీసీ తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మాణిక రావు థాక్రే, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శులు, టీపీసీసీ ముఖ్య నాయకులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జి మధుసూదన్ రెడ్డి, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి, ఒబెదుల్లా కొత్వాల్, ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు వాకిటి శ్రీహరి, రాజేంద్రప్రసాద్, వంశీకృష్ణ, టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు వినోద్, సంజీవ్ ముదిరాజ్, ప్రదీప్ గౌడ్, నారాయణపేట నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు శివకుమార్, బడంగ్ పేట్ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి వసంత రాఘవేందర్, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు జహీర్ అక్తర్, జిల్లా అధ్యక్షుడు రాములు యాదవ్ పాల్గొన్నారు.

అత్యాధునిక సదుపాయాలతో వందపడకల ప్రభుత్వాస్పత్రి

- 27న మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా ప్రారంభం
- ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



నవ తెలంగాణ -జడ్చర్ల

నియోజకవర్గ ప్రజల ఎన్నో రోజుల కలయిన వంద పడకల ప్రభుత్వాస్పత్రి అత్యాధునిక సదుపాయాలతో నిర్మించినట్లు ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం ఆయన పట్టణంలోని 16,17 వార్డులలో పర్యటించి డబుల్ బెడ్రూం లబ్ధిదారుల ఎంపికను చేపట్టారు. అనంతరం గంగాపూర్ ప్రధనా రహదారిలో నిర్మిస్తున్న వంద పడకల ప్రభుత్వ ఆస్పత్రి వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 27న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు చేతుల మీదుగా ఆస్పత్రిని ప్రారంభించనున్నట్లు తెలిపారు. నూతనంగా నిర్మించిన ఆస్పత్రిలో రోగులకు అన్నిసదుపాయాలు వసతులు కల్పిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే వచ్చే నెల మొదటి వారంలో మండలంలోని అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లను ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అందులో భాగంగానే ప్రతిరోజూ స్వయంగా ఇంటింటికీ తిరిగి అర్హులను గుర్తిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ చైర్పర్సన్ శ్రీమతి దోరేపల్లి లక్ష్మీరవీందర్, కమిషనర్ మహమూద్ షేక్, వార్డుకౌన్సిలర్ దేశవాళి సతీష్‌కుమార్, వైద్యాధికారులు, మున్సిపల్ కౌన్సిలర్స్ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీలకు రూ.1190 కోట్లు విడుదల

నవతెలంగాణ- బాలానగర్

గ్రామ పంచాయతీలకు రూ. 1190 కోట్ల నిధులను విడుదల చేస్తూ తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సందర్భంగా జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ప్రణీల్ చందర్ ఆధ్వర్యంలో సర్పంచులు ఘనంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని తిరుమల హిల్స్‌లోని తన క్యాంపు కార్యాలయంలో బుధవారం ఘనంగా గజమాలతో సత్కరించారు. పెద్ద ఎత్తున తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ పథకాలను గ్రామీణ ప్రాంత ప్రజలకు అందజేస్తూ గ్రామపంచాయతీలకు నిధులు విడుదల చేయడం చాలా అభినందనీయమని తెలియజేశారు. పెండింగ్ లో ఉన్న నిధులు విడుదల కావడంతో గ్రామాల్లో అభివృద్ధి పనులు మరింత వేగంగా ముందుకు సాగుతాయని సర్పంచులు తెలి యజేశారు. తెలంగాణ రాష్ట్రంలోని గ్రామపంచాయతీలు భారతదేశ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పథకాలలో 30 శాతం పథకాలను కైవసం చేసుకోవడం తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణమని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తెలిపారు. గ్రామాల్లో సర్పంచులు తమ సొంత నిధులు వెచ్చించి పనులు చేసి గ్రామాన్ని అభివృద్ధి చేయడం చాలా సంతోషమైన విషయమని అన్నారు. రాబోవు వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని సర్పంచులు గ్రామాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు ప్రణీల్ చందర్, జిల్లా సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడు యాదయ్యయాదవ్, జిల్లా కార్యదర్శి జంగారెడ్డి, జిల్లా ఎస్టీసెల్ అధ్యక్షుడు తిరుపతినాయక్, రాజాపూర్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, అధ్యక్షులు సత్యం, సర్పంచ్‌లు రవీందర్‌రెడ్డి, బాలయ్య, కృష్ణయ్య, వల్లూరు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీ బాలాజీ రైస్ మిల్ సీజ్

నవతెలంగాణ -మహమ్మదాబాద్

వరిధాన్యం కొనుగోలులోరైతులు నుంచి అధికంగా తరుగు తీస్తూ రైతులను నష్టం చేస్తున్న శ్రీ లక్ష్మీ బాలాజీ రైస్ మిల్‌ను జిల్లా అధికారులు తాత్కాలికంగా సీజ్ చేసినట్లు ఎన్ఫోర్స్మెంట్ డీటీ ఆదిత్యగౌడ్ తెలిపారు. మహమ్మదాబాద్, హన్వాడ, సరిహద్దుల్లోగల శ్రీ బాలాజీ రైస్‌మిల్‌కు హన్వాడ, కోయిలకొండ, మహమ్మదాబాద్, గండీడ్ మండలాల నుంచి వరి ధాన్యం తరలించేవారు. కొనుగోలు కేంద్రాల్లో సరైన తూకంతో రైతులు రైస్ మిల్ కు తరలించిన మిల్లర్ క్వింటాల్‌కు 6కిలోలు తరుగు తీస్తున్నారని రైతులు గతవారం రోజుల నుంచి జిల్లా రైతు సంఘం నాయకులు, రైతులు ధర్నాలు నిరసనలు తెలిపారు. జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు జీ నరసింహులు సోమవారం ప్రజావాణిలో నేరుగా కలెక్టర్ వరి ధాన్యం విక్రయించడంలో శ్రీ లక్ష్మీ బాలాజీ రైస్ మిల్ క్వింటాలుకు 6 కిలోలు తరుగుడు తీస్తుందని రైతులకు తీవ్ర నష్టపోతున్నారని అట్టి రైస్ మిల్‌పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. మిల్లర్‌పై చాలామంది రైతులు నాయకుల నుంచి అనేక ఆరోపణలు రాగా జిల్లా అధికారులు జేసీ ఆదేశాల మేరకు విచారణ చేపట్టి కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని ఇతర రైస్ మిల్లులకు తరలించి తాత్కాలికంగా మిల్లును సీజ్ చేసినట్లు అధికారులు ప్రకటించారు.

రైతులను ఇబ్బంది కలిగిస్తే చర్యలు

మహమ్మదాబాద్: రైతులను ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు ఉంటాయని తాసిల్దార్ ఆంజనేయులు తెలిపారు. మండల పరిధిలోని నంచర్లలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పా టుచేసిన వరికొనుగోలు కేంద్రంలో రైతులను తీవ్ర ఇబ్బందులు గురి చేయడంతో రైతుల నుంచి తరుగు అధికంగా కొనుగోలు కేంద్రం నిర్వహణ సక్రమంగా లేదంటూ బుధవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బిక్షపతి అధికారుల దృష్టికి తీసుకపోవడంతో రైతులు రోడ్డుపై నిరసన తెలిపే సమయంలో తాసిల్దార్ అక్కడికి చేరుకొని రైతులకు సర్ది చెప్పారు. కొనుగోలులో ఎలాంటి అవక తవకలు జరగకుండా తగిన చర్యలు తీసుకుంటామని రైతులకు సర్ది చెప్పారు. అనంతరం ఆయన పీఏసీఎస్ సిబ్బందితో మాట్లాడుతూ.. తరుగు పేరిట తడిసిన ధాన్యం పేరిట రైతులకు నష్టం కలిగిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. రైతులు నష్టపోకుండా అదనంగా తరుగు తీసుకోవడానికి వీలు లేదని సిబ్బం దికి సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

రాజాపూర్: మండలంలోని ఖానాపూర్ గ్రామానికి చెందిన బాంద్ర రమేష్ కూతురు స్వాతి వివాహానికి రూ. పదివేలు ఆర్థిక సహాయన్ని బీఆర్ఎస్‌పార్టీ యువ నేత చించోడ్ అభిమాన్యురెడ్డి యువసేన సభ్యుల ద్వారా బుధవారం అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు భరత్ రెడ్డి, శ్రీను, ఆంజనేయులు, శ్రీను, వెంకటయ్య, వెంకట్ రెడ్డి, యాదగిరి, యాదయ్య, సత్యనారాయణ, యాదగిరి, భాస్కర్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

పాలమూరు-రంగారెడ్డి పనులు వేగవంతం చేయాలి

- సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ
- చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలి
- సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సాగర్



నవతెలంగాణ- మహబూబ్నగర్ ప్రాంతీయ ప్రతినిధి/ కొల్లాపూర్

పాలమూరు రంగారెడ్డి పనుల్ని వేగవంతం చేస్తూ సీఎం కేసీఆర్ స్వయంగా ప్రాజెక్టులను పరిశీలించాలని సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు జాన్ వెస్లీ, టి సాగర్ తెలిపారు. బుధవారం కొల్లాపూర్ మండల పరిధిలోని పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులను సీపీఎం రాష్ట్ర ప్రతినిధుల బృందం ప్యాకేజీ వన్ పనులను అధికారులు మ్యాపు ద్వారా వారికి వివరించారు. అనంతరం పనుల్లోని పంప్‌హౌస్ అప్రోచ్ ఛానల్ హెడ్ రెగ్యులేటర్ మెయిన్‌టనెల్స్ సర్జిపుల్ హౌస్ డెలివన్స్ ప్యాకేజీ టు లోని కట్ట పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. పాలమూరు -రంగారెడ్డి పనుల్లో పూర్తిగా వెనుకబడిందని సీఎం కేసీఆర్ గతంలో వెనుకబడిన పాలమూరు జిల్లాను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తామని గతంలో మాట ఇచ్చారన్నారు. ముఖ్యమంత్రి పనులను స్వయంగా పర్యవేక్షించడంతో పనులు వేగంగా జరగడం నిధులు కేటాయింపు అవకాశం ఉంటుందని వెంటనే సీఎం పర్యవేక్షణ చేయాలన్నారు. జూన్ వరకు 8 టీఎంసీల ఎత్తిపోయాల్సిందిగా జూన్ వరకు రెండు టీఎంసీల నీటిని ఎత్తిపోసే విధంగా పనులు పనులు చేపడుతున్నారని, పనులు వేగంగా జరగాలంటే పరికరాలు అందించడంలో జాప్యం కొంత జరుగుతుందన్నారు. సీపీఎం ఈ పనులపై ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామన్నారు. దాదాపు ఆరు జిల్లాల పరిధిలోని 16 నియోజకవర్గాల పరిధిలోని 12 వేల రెండు వందల గ్రా మాలకు 12 లక్షల 30 వేల ఎకరాలకు సాగునీరు అందించే ఈ ప్రాజెక్టు కోసం సాగు, తాగునీటిని అందించే దానికోసం ఈ ప్రాజెక్టుని చేపట్టడం జరిగిం దన్నారు. దాదాపు 35 వేల కోట్లతో పనులు ప్రారంభించి 45వేల కోట్ల దాకా ఎస్టిమేషన్ తెచ్చారన్నారు. ఉదండాపురం నుంచి కాల్వల ద్వారా నీరు పారేందుకు క్యాబినెట్‌లో నిధులు కేటాయించడం స్వాగతిస్తున్నామన్నారు. ఉమ్మడి మహబూబ్నగర్, వికారాబాద్, రంగారెడ్డి జిల్లాలకు సంబంధించి సాగు, తాగునీటికి ఈ ప్రాజెక్టు ద్వారా జూలై లోపు నీళ్లను తీసుకొస్తామని ఆగస్టు లోపు పూర్తిచేస్తామని సీఎం కేసీఆర్ చెప్పినట్టు తెలిపారు. ప్రాజెక్టును అత్యంత వేగంగా నిధుల కొరత లేకుండా చూడాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిపై ఉందన్నారు. పనులు వేగంగా చేయాలన్న ఉద్దేశంతో నాణ్యత లోపాలు లేకుండా పూర్తి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సీపీఎం రాష్ట్ర నాయకులు భూపాల్, ధర్మనాయక్, జిల్లా కార్యదర్శి వర్గ పర్వతాలు, వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్, జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు దేశనాయక్, కొల్లాపూర్ మండల కార్యదర్శి బి శివవర్మ జిల్లా కమిటీ సభ్యులు నర్సింహరెడ్డి, ఈశ్వర్, దశరథం, మండల నాయకులు అశోక్, బాల పీర్, ఎండీ సలీం, కిరణ్ కుమాం తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలం..

- టీపీసీసీ ఉపాధ్యక్షుడు, జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్



నవతెలంగాణ - ఊర్కొండ/ మిడ్జిల్

అధికారంలోకి రాకముందు.. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందినదని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ విమర్శించారు. బుధవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు.. కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు ఎన్నికల హామీలను అమలు చేయకుండా జాప్యం చేస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో డబుల్ బెడ్రూం ఇండ్లు, రైతులకు రుణ మాఫీ అంటూ గొప్పలు చెప్పి నేడు వాటిని విస్మరించారని దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఎన్నికల హామీలైన రైతు రుణమాఫీ, నిరుపేదలకు డబుల్ బెడ్రూంలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వీటిని ఇవ్వకుండా ప్రజ లకు ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని తెలిపారు. అంతేకాకుండా బీఆర్ఎస్, బీజేపీ నాయకులు ఢిల్లీలో దోస్తీ చేస్తూ గల్లీలో కుస్తీలు పడుతున్నారని విమర్శించారు. అదేవిధంగా వాడ్యాల గేట్ వద్ద కాంగ్రెస్ నాయకులు వాడ్యాల విజయ్ కుమార్ ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్‌ను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అల్వాల్ రెడ్డి, ఉమ్మడి మండల మాదారం గ్రామానికి చెందిన సర్పంచ్ నిఖిల్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాదారం సర్పంచ్ ధ్యాప నిఖిల్ రెడ్డి, జడ్చర్ల నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు జనార్దన్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, అశోక యా దవ్, నిజాజొద్దీన్, అబ్ పాష, తిరుపతయ్య, తిమ్మనపల్లి ఉపసర్పంచ్ శివలీల రాజు, జగదీష్, శ్యామ్, బాలకృష్ణ, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు..

నవతెలంగాణ - ఊరుకొండ/బాలానగర్

జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ఉపాధ్యక్షుడు ఎర్రశేఖర్ పుట్టినరోజు వేడుకలు మాదారం సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ధ్యాప నిఖిల్ రెడ్డి, బాలానగర్ మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తిరుపతి, దత్తాత్రేయ, హరిసింగ్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రానికి భారీగా చేరుకున్న కాంగ్రెస్ శ్రేణులు భారీ గజమాలను యంత్రం సాయంతో మాజీ ఎమ్మెల్యేకు వేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ర్యాలీగా వెళ్లి కేకు కట్ చేశారు. గ్రామాల వారిగా కలుస్తూ కేకు తినిపించారు. అంతకుముందు కాంగ్రెస్ పార్టీ నాయకులు మండలంలోని ఊర్కొండపేట అభయాంజనేయ స్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ పేరుతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాదారం సర్పంచ్ నిఖిల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కంఠం విజయుడు, అయూబ్‌పాషా, మనోహర్ రెడ్డి, ఆదినారాయణ, జగదీశ్వర్, తిరుపతయ్య ఆంజనేయులు, చంద్రయ్య, విజయకుమార్, యాదయ్య, సాయిలు, మల్లయ్య, నసీరు వాడియాల గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



బాలానగర్‌లో..

గడ్డంపల్లిని సందర్శించిన "మన ఊరు- మన చరిత్ర" బృందం

నవ తెలంగాణ -మహబూబ్నగర్ ప్రాంతీయ ప్రతినిధి

మన ఊరు- మన చరిత్ర ప్రాజెక్టులో భాగంగా జిల్లా కో-ఆర్డినేటర్ డాక్టర్ పెబ్బేటి మల్లికార్జున్ గడ్డంపల్లి గ్రామాన్ని సందర్శించారు. గ్రామానికి చెందిన 96సంవత్సరాల వయస్సు గల మొక్తాల నరసింహ్మను మరియు గ్రామస్తులను కలిసి గ్రామ చరిత్రకు సంబంధించిన వివరాలను సేకరించారు. ఒకప్పుడు గుడిసెలతో కూడిన బొంతగడ్డ, బొంత తాడూరు పేర్లతో రెండు గ్రా మాలుగా ఇది ఉండేది. ప్రస్తుతం ఊరు ఉన్న స్థలానికి సంచార వశమున గడ్డం గలిగిన ఒక వ్యక్తి వచ్చి స్థిరపడ్డాడు. ఆ రెండు గ్రామాల ప్రజలు ప్లేగు వ్యాధి మరే ఇతర కారణముల వలననో ఈ గడ్డమీదికి వచ్చి గ్రామాన్ని నిర్మిం చుకున్నారు. మరికొంతమంది ప్రస్తుతం ఉన్న గౌతంపల్లి గ్రామ స్థలానికి వెళ్లి గ్రామాన్ని నిర్మించుకున్నారు. గడ్డం ఉన్న వ్యక్తి దగ్గరకు వచ్చి ఊరు నిర్మాణం చేయడంతో గడ్డంపల్లి అని పేరు వచ్చిందని చెప్పారు. ఈ గ్రామం కేంద్రంగా రెడ్డి రెడ్డి వంశస్తులు అనంతసాగర్, గౌతంపల్లి, గట్టు రావిపాకుల గ్రామాలను పరిపాలన చేశారు. వసూలు చేసిన సిస్తులో 25శాతం నిజాంకు చెల్లించేవా రట. ఈ వంశస్తుల వారసుడు రెడ్డి రెడ్డి రణధీర్ రెడ్డిని గ్రామంలో కలిసి వివరా లను తెలుసుకున్నారు. ఈ గడి కేంద్రంగా పాపిరెడ్డి, గోపాల్‌రెడ్డి, శేఖర్‌రెడ్డిలు స్వాతంత్రం వరకు పాలన చేశారు. వనపర్తి సంస్థాన అధిపతి పెద్ద రాజా రా మేశ్వరరావు భార్య శంకరమ్మ, ఈ గడికి చెందిన రామచంద్రారెడ్డి భార్య రామ చంద్రమ్మ అక్క చెల్లెల్లు. రామచంద్రమ్మకు ఆ రోజుల్లో కట్నంగా బుద్ధారం దగ్గర 400 ఎకరాలు ఇవ్వడం జరిగిందన్నారు. స్వాతంత్ర్యాన్ని కంటే ముందు ఈ వంశానికి చెందిన దామోదర్ రెడ్డి లండ న్ లో చదివి బారిష్టర్‌గా పనిచేశార న్నారు. స్వా తంత్ర్యం సమయంలో వెయ్యి ఎకరాలు కలిగి, భూమి సీలింగ్ యాక్ట్‌లో 500 ఎకరాలను ప్రజలకు పంచి పెట్టడం జరిగిందన్నారు. ఈ గ్రామవాసి లింగోజీరావు కమ్యూనిస్టు పార్టీలో పనిచేస్తూ రజా కార్లకు, భూస్వా ములకు వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని ఈ ప్రాంతం నుంచి నడిపారన్నారు. కొమ్ము బాలయ్య అనే వ్యక్తి లింగోజీ రావుతోపాటు ఉద్యమంలో పాల్గొన్నారు. మల్లేశ్వరం చెరువు పేరుతో ఊర చెరు వు వెంకటయ్య కుంట, నారాయణ కుంట, జంగి రెడ్డి కుంట, తమ్మలోనికుంట, మొండికుంట అని ఐదు కుంటలు వ్యవసాయానికి నీళ్లను అందిస్తున్నాయి. ఊరిలో గతంలో లోతైన మంచినీటి బావి ఉండేది. ఆ బావితో "గడ్డంపల్లి బాయిలోకి పోయినట్లు అక్కడనే పోతివి" అనే నానుడి వచ్చింది. ఈ కార్యక్ర మంలో గ్రామస్తులు మిద్దె జానకి రాముడు, జాడి వెంకటయ్య, రంగారెడ్డి, హనుమంతరెడ్డి, పర్వతాలు, సూర్యం, కొమ్ము బాలపీరమ్మ తదితరులు పాల్గొన్నారు.



నిర్వాసితులకు భూమి ఇవ్వాలి

- సీఎల్పీ నేత భట్టి విక్రమార్క

నవతెలంగాణ -జడ్చర్ల

ఉదండాపూర్ రిజర్వాయర్ ప్రాజెక్టు నిర్మాణానికి చేసిన భూ సేకరణ విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం 2013 భూసేకరణ చట్టాన్ని తుంగలో తొక్కిందని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఆరోపించారు. ఆయన చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర బుధవారానికి 69వ రోజుకు చేరుకోగా మండలంలోని ఉదండాపూర్ భూనిర్వాసితులతో ఆయన మాట్లాడారు.. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం భూములు తీసుకోవాలని కోరిన ఉదాండపూర్ ప్రాజెక్టు నిర్వాసితులను బీఆర్ ఎస్ ప్రభుత్వ పెద్దలు, అధికారులు పెడుతున్న ఇబ్బందులను తెలంగాణ సమాజానికి ఆవాస్తవాలు చెప్పడానికే ఈ ప్రాజెక్టును సందర్శించి నిర్వాసితులను కలవడం జరిగిందన్నారు. ఉదండాపూర్, వల్లూరు ప్రజలు అమాయకులు, పోలీసులతో బెదిరించి, నియంతృత్వ పోకడలతో బలవంతంగా భూములు గుంజు కునే వికృత చర్యలను ఖండిస్తున్నామన్నారు. నిర్వాసితులు న్యాయస్థానం ఆశ్ర యించి కోర్టు నుంచి ఇంజక్షన్ ఆర్డర్ తెచ్చుకున్న రైతులపై బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలు, అధికారులు కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడటం, పోలీసులతో బెదిరిం పులకు దిగడం సరికాదని అన్నారు. ఉదండాపూర్‌కు చెందిన రైతులు సిద్ధపు రం మల్లయ్య, లక్ష్మమ్మ తదితరులు2013 భూసేకరణ చట్టం అమలు చేయాలని కోర్టును ఆశ్రయించినందుకు మల్లయ్య భూమిని ప్రొహిబిటెడ్ లిస్టులో పెట్టారని, లక్ష్మమ్మకు ఐదు ఎకరాల భూమి ఉంటే 18 గుంటలకు మాత్రమే పాస్ బుక్కులు ఇచ్చినట్లు బాధితులు తమ దృష్టికి తీసుకొచ్చారని, ఇది ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కోర్టుఆర్డర్ ఉన్న భూముల్లో పనిచేయొద్దని నిర్వా సితులు తాసిల్దార్ వద్దకు వెళ్తే ఆర్డీవో వద్దకు వెళ్లమని, ఎమ్మెల్యే వద్దకు వెళ్లమని చెప్పడం సమంజసం కాదని, అధికారులు చట్టబద్ధంగా పనిచేయాలన్నారు. ప్రాజెక్టులు అనుకున్న గడువులోగా పూర్తి చేయడంతోపాటు నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పరి హారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ నాయకులు మాజీ ఎంపీ డాక్టర్ మల్లురవి, జడ్చర్ల నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి అనిరుధ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

- ఎస్పీ కే నరసింహ



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

రూరల్ పోలీస్, సీసీఎస్ పోలీస్ స్టేషన్ వారి సహకారంతో అలవాటు పడిన, కరుడుగట్టిన అంతర్రాష్ట్ర నేరస్తురాలైన చెంచులక్ష్మీతో పాటు మరో ఇద్దరు దొంగలను అరెస్టు చేసినట్లు ఎస్పీ కే నరసింహ తెలిపారు. బుధవారం వారిని మీడియా ముందు ప్రవేశపెట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో నిరంతరం దొంగతనాలకు పాల్పడుతూ పోలీసులకు దొరకకుండా తప్పించుకు తిరుగుతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠను పోలీసులు అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి దాదాపు 70 గ్రాముల బంగారం వస్తువులు 700 గ్రాముల వెండి వస్తువులు రెండు వాచీలు రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు వారు తెలిపారు. రాష్ట్రానికి చెందినవారుగా గుర్తించామన్నారు. వారిపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. నేరస్తుల నుంచి మొత్తం 70 గ్రాముల బంగారం,731 గ్రాముల వెండి, రెండు చేతి గడియారాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. మొదటి నేరస్తురాలైన చెంచులక్ష్మి, ఏ గడ్డంలక్ష్మి నల్లగొండ జిల్లా మిర్యాల గూడకు చెందిన వ్యక్తి ఈమె తన 16 వ యేట నుంచే దొంగతనాలకు అలవాటు పడింది. తెలుగు రాష్ట్రాలతో కర్నాటక రాష్ట్రంలో కూడా దాదాపు వందకుపైగా దొంగతనాలకు పాల్పడి అనేక మార్లు జైలుకు వెళ్లి బైలుపై బయటకు వచ్చిందన్నారు. కొన్నాళ్లు పరివర్తనలో భాగంగా చెంచెల్ గూడ జైల్ వద్ద పెట్రోల్ బంక్‌లో పనిచేసింది. మరలా దొంగతనాలకు పాల్పడి చివరగా అంబర్‌పేట నుంచి గత సంవత్సరం డిసెంబర్ 15కు జైల్‌కు వెళ్లి ఈ సంవత్సరం మార్చి 3న విడుదలైంది. మిగతా నేరస్తులలో ఎరుకలి రేణుక చెంచులక్ష్మి దొంగతనం చేసిన సొమ్మును అమ్ముకొస్తుంది, ఎరుకలి పద్మ, రేణుకా మూడో కూతురు, పద్మ రేణుక కొడుకు నరేశ్ భార్య వీరు ఇరువురు లక్ష్మి దొంగతనం చేస్తుండగా బయట కాపలా కాస్తారన్నారు. ఆ విధంగా వచ్చిన సొమ్ముతో అందరూ జల్సా చేస్తారని అన్నారు. నేరస్తులు నేరం చేయు విధానం నేరస్తులు ముందుగా నేరం చేసే దగ్గరలో ఉంటూ తాళాలు వేసిన ఇంటిని గమనించి అదును చూసి ఒకరు బయట కాపలాగా ఉండగా లోపల లక్ష్మి దొంగతనం చేస్తుండగానే అరెస్టు చేసినట్లు తెలిపారు. డీఎస్పీ మహేశ్, సీసీఎస్ ఇన్స్పెక్టర్ ఇఫ్తాకార అహ్మద్, మహబూబ్నగర్ రూరల్ సీఐ రాజేశ్వర్గౌడ్, ఫింగర్ ప్రింట్స్ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, రూరల్ ఎస్సై వెంకటేశ్వర్లు, రూరల్ పోలీస్ స్టేషన్లో పని చేయుచున్న సిబ్బంది, నయీవమ్, వనజరెడ్డి, శంకరయ్య, ఖలీమ్, మహేందర్ శేఖర్‌రెడ్డి, హోంగార్డ్ పుష్పలతలను ఎస్పీ అభినందించారు.

ట్రాఫిక్ సిబ్బందికి కూలింగ్ గ్లాసెస్ పంపిణీ

నవతెలంగాణ- మహబూబ్ నగర్

ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ట్రాఫిక్ సిబ్బందికి కూలింగ్ గ్లాసెస్ పంపిణీ చేసినట్లు ఎస్పీ కె నరసింహ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డీజీపీ అంజనీకుమార్ ఆదేశాల మేరకు బుధవారం జిల్లా పోలీసు ప్రధానకార్యాలయం శ్రీమాన్ గ్రూప్, వరల్డ్ కన్స్యూమర్ రైట్స్ ఫౌండర్ ప్రెసిడెంట్ వారు స్పాన్సర్ చేసిన కూల్‌వాటర్ బాటిల్స్, కూలిం గ్‌గ్లాసెస్‌ని ఎస్పీ సిబ్బందికి అందజేశారు. ట్రాఫిక్ సిబ్బంది సంక్షేమానికి అన్నివేళలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాములు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ సురేష్ కుమార్, ఏఆర్‌డీ ఎస్పీ శ్రీనివాసులు, ట్రాఫిక్ సీఐ అశోక్, శ్రీమాన్ గ్రూప్ అధినేత అనుక్ చక్రవర్తిఅయిత, ప్రెసిడెంట్ బలగం పూర్ణ చంద్రగౌడ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళా సమైక్య భవన సమస్యలు పరిష్కరించాలి : సీపీఐ



ఆత్మకూరు : అమరచింత మండలకేంద్రంలోని మహిళా సమైక్య భవనంలో సమస్యలు తీష్ట వేశాయని, వెంటనే పరిష్కరించాలని సీపీఐ నాయకులు కోరారు. బుధవారం సమైక్య భవనాన్ని సీపీఐ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భవనం రంగు పోయిందని కలర్ వేయాలని, మరుగుదొడ్లు శిథిలావస్థలో ఉన్నాయని, నీరు లేక నిర్వహణ ఇబ్బందిగా మారిందని పేర్కొన్నారు. భవనంపైన సింథటిక్ ట్యాంకు ఏర్పాటు చేయాలని అన్నారు. ఫ్లోరింగ్ పాడైనదని మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు . ఈ సమస్యలపై ఇదివరకు ముగ్గురు కమిషనర్ల దృష్టికి తెచ్చిన పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమైక్య భవనంలోని సమస్యలపై స్పందించకుంటే మహిళలను సమీ కరించి ఆందోళన చేపట్టనున్నట్లు హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో సీపీఎం అమరచింత మండలం కార్యదర్శి అబ్రహం, పట్టణ కార్యదర్శిభాస్కర్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కుతుబ్ , నాయకులు శ్యాంసుందర్ , ఎర్రన్న తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలి

- రాష్ట్ర పౌర సరఫరా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్





వనపర్తి : ఎండాకాలం వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని రాష్ట్ర పౌరసరఫరాలు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ సూచించారు. బుధవారం ఉదయం వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పై జిల్లా కలెక్టర్లు అదనపు కలెక్టర్లు, పౌర సరఫరాల శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అకాల వర్షాలు వచ్చి రైతులు ఇబ్బం దులు పడుతున్నారని, రైతులకు ఇబ్బందులు కలుగ కుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఇందుకు కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు క్షేత్రస్థాయిలో కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షించాలని సూచించారు రైస్ మిల్లుల్లో లారీలు ఎక్కువ రోజులు నిల్వకుండా వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు అన్లోడింగ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు కేవలం లారీలను మాత్రమే కాకుండా ట్రాక్టర్లను సైతం ఉపయో గించుకోవాలని సూచించారు. ధాన్యం ఎఫ్.సి. ఐ నిబం ధనల మేరకు కొనుగోలు చేసి రైస్ మిల్లులకు పంపాలని తెలియజేశారు. మిల్లులకు తడిచిన ధాన్యం ఎక్కువగా వస్తుందని, ఇతర రాష్ట్రాల నుండి ఏ మాత్రం ధాన్యం రాకుండా చెక్ పోస్టుల వద్ద కట్టుదిట్టం చేయాలని సూచించారు. రైస్ మిల్లుల లో ధాన్యం పెట్టుకోడానికి స్థలం సమస్య ఉంటే జిల్లాలోని ఇతర గోదాముల ను తాత్కాలిక పద్ధతిలో అప్పగించి ధాన్యం నిలువ చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో గత సంవత్సరం 1.12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించగ ఈ సారి ఇప్పటికే 1.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. జిల్లాలో ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా సాగుతుందని, ప్రభుత్వం ద్వారా ఇచ్చిన సూచనలు పాటిస్తామని తెలియజేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, జిల్లా పౌర సరఫరాల అధికారి కొండల్ రావు, జిల్లా గ్రామణాభివృద్ధి శాఖ అధికారి నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

యుద్ధ ప్రాతిపదికన ధాన్యం సేకరించాలి : కలెక్టర్

జిల్లాలో ధాన్యం సేకరణ ప్రక్రియ యుద్ధ ప్రాతిపదకన పూర్తి చేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు.మధ్యాహ్నం తహసీల్దార్లు, మండల వ్యవ సాయ అధికారులు, ఏపీఎంలు, రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు, ట్రాన్స్పోర్ట్ టెండర్ దారులతో వెబెక్స్ జూమ్ మీటింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతు పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేయడం జరుగుతుందని, అయితే ఈ ప్రక్రియ వేగవంతంగా జరగాలని ఆదేశించారు. ప్రస్తుతం రోజుకు 7 మెట్రిక్ టన్నుల సేకరణ జరుగుతుందని అయితే గురువారం నుంచి రోజుకు 10 నుంచి12వేల మెట్రిక్ టన్ను ల ధాన్యం సేకరణ జరగాలని ఆదేశించారు. జూన్ మొదటి వారంలో ఋతుపవనాలు రాష్ట్రానికి రానున్న ందున జూన్ 3వ తేదీ లోగా ప్రతి గింజను కొనుగోలు పూర్తి చేసి ప్రక్రియ పూర్తి కావాలన్నారు. తాహసీల్దార్లు, సహకార సంఘాలు, పౌర సరఫరాల శాఖ ప్రతి ఒక్కరూ ధాన్యం కొనుగోలు పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదే శించారు. రైస్ మిల్లు కు వచ్చిన ధాన్యం ట్రాక్స్ షీట్ వారీగా వెంటనే దించుకోవాలని,ఆలస్యం చేయవద్దని మిల్లర్లను సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో రైతులకు ఇబ్బందులు జరగడానికి వీలులేదని ఆదేశించారు. అధికారులు ఎవరైనా నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏ రోజుకు ఆ రోజు ట్యాబ్ ఎంట్రీ చేయాలని, తద్వారా రైతులకు సకాలంలో పేమెంట్ జరిగే విధంగా చూడాలని ఆదేశించారు. హమాలీ, ట్రాన్స్పోర్ట్, మిల్లర్ల సమస్యలు ఉంటే గ్రూప్‌లో సమాచారం పెట్టాలని సూచించారు. సరైన తేమ శాతం లేదని రోడ్ల పై,కల్లాలలో టార్పాలిన్ కప్పి ఉంచిన ధాన్యాన్ని ముందుగా తరలించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.అందుకు వ్యవసాయ విస్తర్ణఅధికారులు రైతులతో మాట్లాడి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తరలించే విధంగా చూడాలని ఆదేశించారు. ధాన్యం లో తాల్, తేమశాతం చూసుకొని రైస్‌మిల్లులకు పంపాలన్నారు. లారీల సమస్య ఉంటే గ్రామం లోని ట్రాక్టర్లను ఉపయోగించుకోవాలన్నారు. ట్యాబ్ ఎంట్రీ ఆలస్యం చేసిన సీ. ఈ. ఓ లు తనకు నేరుగా వచ్చి సంజాయిషీ ఇచ్చుకోవాలన్నారు. అదనపు కలెక్టర్ డీ వేణు గోపాల్, సివిల్ సప్లై అధికారి కొండలరావు, డీ ఆర్‌డీ ఓ నరసింహులు, సహకార సంఘ కార్యాలయ సూపరి ంటెండెంట్ శ్రీనివాస్, తాహసీల్దార్లు, ఏఓ లు, పీఏసీఎస్ డైరెక్టర్లు ఉన్నారు.

వనపర్తి మెడికల్ కళాశాలకు..
56 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్ల కేటాయింపు

- మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

నవ తెలంగాణ - వనపర్తి

వనపర్తి మెడికల్ కళాశాలకు 50 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించడం శుభపరిణామం అని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రెండు రోజుల క్రితం తొలిసారిగా తెలంగాణలో 1061 మంది అసిస్టెంట్‌ప్రొఫెసర్ పోస్టులను ఒకే రోజు నియామకం చేపట్టిందని పేర్కొన్నారు.అందులో భాగంగా వనపర్తి జిల్లాకు 56 మందిని వనపర్తికి కేటాయించినట్లు తెలిపారు. వైద్యవిద్యలో ఇంతమందిని ఒకేరోజు నియమిం చడం దేశంలోనే ఇది రికార్డని పేర్కొన్నారు. ప్రభుత్వ వైద్యం పటిష్టతకే కొత్త మెడికల్ కళాశాలలు చేస్తోందన్నారు. నూతన నియామకాలతో వైద్యవిద్య మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు.వనపర్తి మెడికల్ కళాశాలకు 56 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లను కేటాయించినందుకు సీఎం కేసీఆర్‌కు , ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావుకు మంత్రి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

రాష్ట్రస్థాయి బాల సాహిత్య సమ్మేళనం



కొత్తకోట : తెలంగాణ సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి బాలసాహిత్య సమ్మేళనాన్ని బుధవారం నిర్వహించారు. బాలసాహిత్యం నాడు-నేడు ఏ విధంగా మార్పులు జరిగాయో డా. తూర్పింటి నరేశ్ కుమార్ వక్తగా పాల్గొని వివరించారు. అనంతరం సాహితీ పరిషత్తు ప్రధాన కార్యదర్శి జుర్రు చెన్నయ్య సాహితీవేత్తలు నరేశ్ ను శాలువా , మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. రాష్ట్రస్థాయి బాలసాహితీ వేత్తగా నరేశ్ కుమార్ పాల్గొనడం పట్ల సాహితీవేత్తలు శంకర్ గౌడ్ , బెట్కరోజు చంద్రశేఖర్, కందూరి నారాయణరెడ్డి,ఉప్పరి తిరుమలేశ్ లు అభినందించారు.

ఆధార్ కేంద్రాన్ని పరిశీలించిన తాహసీల్దార్



ఆత్మకూరు : మదనాపురం మండలంలో గత కొన్ని రోజులగా వివిధ గ్రామాల్లో కొనసాగుతున్న ఆధార్ నవీకరణ కార్యక్రమం బుధవారం కరివేన గ్రామంలో కొనసాగింది. ఈ కార్యక్రమాన్ని మదనపూర్ మండల తాహసీల్దార్ నరేందర్ పరిశీలించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ ఆధార్ కార్డులు 10 సంవత్సరాలు పూర్తయిన వారు ఆధార్ కార్డులను అప్డేషన్ చేసుకోవాలని తెలిపారు. ఆధార్ కార్డు అప్డేషన్ చేసుకొనుటకు ఓటర్ కార్డ్ లేదా బ్యాంకు పాస్ బుక్ లేదా పాన్ కార్డు ఏదో ఒకటి కేంద్రానికి తీసుకొని రావాలని సూచించారు.

క్షయవ్యాధిపై అవగాహన



ఆత్మకూరు : డాక్టర్ ఎండీ ముజాఫర్ ఆధ్వర్యంలో మండలంలోని రేచింతల, తిప్పుడంపల్లి గ్రామాల్లో నిక్షయ దివాస్ కార్యక్రమంలో భాగంగా క్షయ వ్యాధిగ్రస్తులకు బుధవారం అవగాహన కల్పించారు. వివిధ గ్రామాల ప్రజలు టీబీ మీద అవగాహన పొందిన వారు బ్యానర్‌పై సంతకాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ సురేందర్ గౌడ్, ఏఎన్ఎం ఏ. సరిత, ఆశా కార్యకర్తలు, టీబీ వ్యాధి గ్రస్తులు, ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం



ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలో గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న స్వచ్ఛభారత్ మిషన్లో భాగంగా ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం ఐదు, ఆరో వార్డులో బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కేంద్రాలలో ప్రజలు తమ ఇంటి లోని, పరిసర ప్రాం తాల్లో ఉన్నటువంటి చెత్త, పాత వస్తువులను తీసుకొచ్చి వేయాలని కోరారు. ప్రత్యేక ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి , మున్సిపల్ కమిషనర్‌నాగరాజు, కౌన్సిలర్లు పోషన్న ,యాదమ్మ మున్సిపల్ సిబ్బంది,మున్సిపల్ కార్మికులు, ఆర్‌పీలు రేణుక, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వీఓఏల సమ్మె



కొత్తకోట : రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్న వీవోఏల సమ్మె కొత్తకోటలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమీపంలో బుధవారం నాటితో 38 రోజులుగా కొనసాగుతుంది. ఆ సమ్మెలో ఓ తల్లి తన చంటి బిడ్డతో కలిసి సమ్మెలో పాల్గొని న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వాని కోరుతుంది. సారు మా అమ్మకు జీతాలు పెంచమని ప్రతిరోజు మా అమ్మ వారి సిబ్బంది అందరూ టెంట్‌లో కూర్చుం టున్నారు.. ఎండలు ఎక్కువగా ఉన్నాయి.. దయచేసి మా చిన్న పాపల మనవి ఆలకించండి సారు అంటూ దీనంగా సమ్మెలో తల్లి ఒడిలో కూర్చున్న బాలుడు ప్రాధేయపడుతున్నట్లు కనిపిస్తుంది. మీ ప్రభుత్వానికి ఎప్పటిలాగే సేవలు చేస్తారు.. మాకు జీతాలు తక్కువైనందుకే మా అమ్మ ఫ్రెండ్స్ సమ్మె చేస్తున్నారు. అంకుల్.. సారు ఉద్యోగస్తుల అందరికీ హామీ ఇచ్చి అమలు చేస్తున్నారు. చాలా గొప్ప మనసు మీది మా అమ్మకు కూడా జీతాలు పెంచి సెర్ప్ ఉద్యోగులుగా తీసుకోమని ప్రాధేయపడుతున్నాం. మాపై కనికరం ఉంచండి సీఎం సారు అంటున్న బాలుడి చూపు.

పంచాయతీరాజ్ సబ్ డివిజన్‌గా
గట్టు ఏర్పాటుపై హర్షం

గట్టు : జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల నియోజకవర్గంలో గట్టు, కేటి దొడ్డి మండలాలను గట్టు సబ్ డివిజన్‌గా ఏర్పాటు చేసింది. పరిపాలన సౌలభ్యం కోసం అభివృద్ధి పనుల్లో మరింత వేగం పెంచేందుకు ప్రభుత్వం గట్టు సబ్‌డివిజన్ ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. పంచాయతీరాజ్ శాఖ గట్టు సబ్ డివిజన్ గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కృషి అమోఘమని పలువురు తెలిపారు. సీఎం కేసీఆర్ కి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రవల్లి దయాకర్ రావు కి ఎమ్మెల్యేకి గట్టు ఎంపీపీ జె.విజయ్ కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



వీపనగండ్ల : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులైజేషన్ చేస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించడంపై బుధవారం మండల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం మండలఅధ్యక్షులు, శ్రీకాంత్ జనరల్ సెక్రెటరీ బాల శేషు ,మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు రెగ్యులైజేషన్ చేయాలని సమ్మె చేపట్టడం జరిగిందని ప్రభుత్వం సమ్మె వీ రమింపజేయాలని సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని అందులో భాగంగానే సీఎం కేసీఆర్ ప్రకటన చేయడం జరిగిందన్నారు రెగ్యులైజేషన్ చేసిన సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల ఉపాధ్యక్షులు శ్యాంసుందర్, జ్యోతి, ట్రెజర్ ,రాజశేఖర్, మీడియా సెల్ కన్వీనర్ ,నరేష్ గౌడ్, జిల్లా సమన్వయకర్త రాజబాబు ,జాయింట్ సెక్రెటరీ రాము ,రాజు నాయక్ కార్యవర్గ సభ్యులు కురుమన్న ,రామకృష్ణ, రాఘవేందర్ రెడ్డి ,విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేసి ప్రాణదాతలు కండి



వీపనగండ్ల : రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి అని తాసిల్దార్ పాండు నాయక్ ఎంపీడీవో కథలప్ప అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా పలువురు రక్తదానాన్ని చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో రక్తం దొరకక ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని వారి ప్రాణాలు కాపాడడానికి రక్తదానం చేసిన వారి రక్తం ఎంతో ఉపయోగపడుతుందన్నారు కార్యక్రమంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సిబ్బంది ఏఎస్ఐ చంద్రారెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీని వీడిన వైస్ఎంపీపీ



పెద్దమందడి : పెద్దమందడి వైస్ ఎంపీపీ రఘుప్రసాద్ బుధవారం హైదరాబాదులోని పెద్దమందడి ఎంపీపీ మెగారెడ్డి నివాసంలో టీఆర్ఎస్ పార్టీకిరాజీనామా చేశారు.అనంతరం రఘుప్రసాద్ మాట్లాడుతూ తను ఇష్టానుసారంగానే బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నానని, ఇందులో ఎవరి ప్రమేయంగాని, ప్రలోభం గాని లేదని పేర్కొన్నారు. ఇకపై తానుతమ మండల ఎంపీపీ మెగారెడ్డితో కలిసి ముందుకెళ్లాలని నిశ్చయించుకున్నట్లు తన అభిప్రాయాన్ని వెల్లడించారు. బీఆర్ఎస్‌లో వైస్ ఎంపీపీగా పేరుకు మాత్రమే చలామణి అవుతున్నానని, నామమాత్రపు ఇలాంటి పదవులు ఉండటం కంటే స్వచ్ఛందంగా ప్రజల కోసం కష్టపడే మెగారెడ్డి లాంటి వ్యక్తుల వెంట ఉండడం బాగుంటుందని భావించి తను రాజీనామా చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇన్నాళ్లు తనకు పదవి అలంకాంప్రాయంగానే ఉంది తప్పా ఎక్కడ తనను తానుగా గుర్తించిన దాఖలాలు లేవని బీఆర్ఎస్ పార్టీలో కేవలం చెప్పుకునేందుకే పనికి వచ్చే పదవులు తప్పా ప్రజాసేవకు ఉపయోగపడవని ఆయన అన్నారు. మరో రెండు రోజుల్లో 200 మందికి పైగా కార్యకర్తలు నాయకులు ఇతర ప్రజా ప్రతినిధులు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి మెగారెడ్డి వెంట ఉండేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మె గారెడ్డి, కౌన్సిలర్ బ్రాహ్మాచారీ, మణిగిళ్ల తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి క్రీడల్లో పాల్గొనాలి

- జిల్లా పరిషత్ చైర్మన్ కే. లోకనాథ్ రెడ్డి
- జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడల్లో విజేతలకు బహుమతుల ప్రదానం





నవతెలంగాణ - వనపర్తి

ప్రతి విద్యార్థి బాల్యం నుండే చదువుతో పాటు క్రీడల్లో పాల్గొనాలని తద్వారా శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటారని జిల్లా పరిషత్ చైర్మన్ కె. లోక్ నాథ్ రెడ్డి అన్నారు. సీఎం కప్ జిల్లాస్థాయి క్రీడల చివరి రోజు బుధవారం సాయంత్రం స్థానిక బాలకిష్టయ క్రీడా మైదానంలో జరిగిన ముగింపు వేడుకల్లో ముఖ అతిథిగా హాజరయ్యారు. కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తో కలిసి విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమేనని, పోటీల్లో పాల్గొనడం ప్రధానమని పేర్కొన్నారు. మే 22 నుంచి 3 రోజుల పాటు వనపర్తి జిల్లాలో 9 అంశాల్లో క్రీడలు అత్యంత ఘనంగా నిర్వహించగా జిల్లా నలుమూలల నుంచి క్రీడాకారులు, ప్రజలు తరలి వచ్చారని తెలిపారు. ప్రతి ఒక్కరినీ క్రీడల వైపు మళ్లించాలని సూచించారు. ప్రతి పాఠశాల, కళాశాలలో క్రీడా మైదానం ఉండే విధంగా తనవంతు సహకారం అందిస్తానని తెలియజేశారు. సీఎం కప్ క్రీడలకు చైర్మన్ గా వ్యవహరించిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి క్రీడాకారునిలో గెలవాలనే తపన, పట్టుదల ఉంటుందని ఇదే స్ఫూర్తి తనను జీవితంలో విజేతగా నిలుపుతుందని తెలిపారు. ప్రతి క్రీడాకారునిలో ఒక క్రీడా స్ఫూర్తి ఉంటుందన్నారు. ప్రభుత్వం తరపున అన్ని గ్రామ పంచాయతీల్లో, మున్సిపాలిటీల్లో తెలంగాణ క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో, వార్డుల్లో క్రీడలు నిర్వహించేందుకు ఈ క్రీడ ప్రాంగణాలు ఎంతో ఉపయోగ పడ్డాయని అన్నారు. వనపర్తి జిల్లాలో నిర్వహించిన ఈ క్రీడలకు వచ్చిన క్రీడాకారులు, వారిని ప్రోత్సహించిన వారు, వ్యాయామ ఉపాధ్యాయులు, ఎంపీడీఓ లు, నిర్వహణలో పాలుపంచుకున్న అధికారులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. గెలిచిన క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. సి.యం కప్ రాష్ట్ర స్థాయి క్రీడలకు జిల్లా నుంచి వివిధ విభాగాల్లో పాల్గొనేందుకు 178 మంది క్రీడాకారులను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. వారు రాష్ట్ర స్థాయిలో రాణించి వనపర్తి జిల్లాను మొదటి స్థానంలో నిలుపాలని ఆకాంక్షించారు. ఉత్తమ ప్రతిభ కనపరచిన ఉత్తమ క్రీడాకారులు 5 మందికి ఒక్కొక్కరికి కలెక్టర్ వ్యక్తిగతంగా రూ. 5 వేల చొప్పున పారితోషికం అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డీ. వేణుగోపాల్, డీ.ఎఫ్. ఓ నవీన్ రెడ్డి, జిల్లా యువజన క్రీడల అధికారి సుధీర్‌రెడ్డి, డీఈఓ గోవిందరాజులు, అడిషనల్ ఎస్పీ నాసిర్ హుస్సేన్, ఆత్మ కూర్ జెడ్పీటీసీ శివరంజని, కౌన్సిలర్ నాగన్న యాదవ్, జిల్లా అధికారులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

తెలంగాణ సాహితీ మహోత్సవాలను జయప్రదం చేయండి : స్టీరింగ్ కమిటీ



వనపర్తి : ఈ నెల 27, 28 తేదీలలో వనపర్తి పట్టణంలోని దాచల లక్ష్మయ్య ఫంక్షన హాల్లో జరిగే తెలంగాణ సాహితీ మహోత్సవాలను జయప్రదం చేయాలని స్టీరింగ్ కమిటీ డిమాండ్ చేసింది. బుధవారం స్థానిక పట్టణంలోని సగర సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశం అనంతరం స్టీరింగ్ కమిటీ అధ్యక్షుడు డి .కృష్ణయ్య మాట్లాడారు. తెలంగాణసాహితి, ప్రజానాట్యమండలి, తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో 27న,పాటకు పట్టాభిషేకం,28న కవికి పట్టాభిషేకం కార్యక్రమాలు నిర్వహి స్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ శాఖమాత్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, తెలంగాణ సాహిత్య అకాడమీ అధ్యక్షుడు జూలూరి గౌరీ శంకర్, అధికార భాషగా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు మంత్రి శ్రీదేవి ,ప్రముఖ కవి ,ప్రకృతి తత్వవేత్త జయరాజు, తెలంగాణ సాహితి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వల్లబాపురం జనార్ధన్, కే.ఆనందాచారి ,జానపద కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వంగశ్రీనివాస్ గౌడ్, ప్రజా నాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి ఆనంద్ రానున్నటు తెలిపారు. ఈ సందర్భంగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని గాయకులు, కవులు పెద్దసంఖ్యలో నమోదు చేసుకొని హాజరుకావాలని కోరారు.కవులను, సాహిత్యాన్ని అభివృద్ధి పరచడానికి, ప్రజాకళాకారులను ప్రోత్సహించడానికి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో స్టీరింగ్ కమిటీ గౌరవం అధ్యక్షులు గంధం నాగరాజు, ప్రధాన కార్యదర్శి రాజారాం, ప్రచార కార్యదర్శి చీర్ల నాగేంద్రం సాగర్, కార్యదర్శి కాకం అంజన్న తదితరులు పాల్గొన్నారు.


పట్టణ అభివృద్ధికి నిధుల మంజూరు : మున్సిపల్ చైర్‌పర్సన్



పెబ్బేరు : పెబ్బేర్ పట్టణ అభివృద్ధికి నిధులు మంజూరయ్యాయని మున్సిపల్ చైర్పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయినాథ్ వెల్లడించారు. బుధవారం పెబ్బేరు మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్‌తో పాటు మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రె స్వామి యాదవ్, కౌన్సిలర్ పార్వతీ మహేందర్ గౌడ్ విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం పెబ్బేర్ లో అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయన్నారు. పట్టణ ప్రధాన రహదారి సుభాష్ కూడలి వద్ద నుంచి బీజేపీ క్యాంపు వరకు రోడ్డుకు అటు ఇటు డ్రైనేజ్ నిర్మాణానికి టఫ్ ఐ డీసీ ద్వారా రెండు కోట్ల 80 లక్షలు మంజూరయ్యాయి అన్నారు. ఫీకల్ స్లడ్జ్ ట్రీట్మెంట్ ప్లాంట్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి 55 లక్షలు. తడి చెత్త పొడి చెత్త డంపు నిర్మాణానికి 50 లక్షలు మంజూరు అయ్యాయి. దీంతోపాటు అంబేద్కర్ పార్కు మినీ స్టేడియం, కమ్యూనిటీ హాల్స్ తదితర వాటికోసం నిధులు మంజూరయ్యాయని అన్నారు. అసంపూర్తిగా ఉన్న పలు కుల సంఘాల కమ్యూనిటీ భవనాల పట్టణ అభివృద్ధికి ప్రత్యేక నిధులు రూ.64 లక్షలు మంజూరయ్యాయన్నారు. పుర పాలక కేంద్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు తుది దశలో ఉన్నాయని, వాటికోసం దరఖాస్తుల గడువు ఈ నెల 30 వరకు పొడి గించినట్లు పేర్కొన్నారు. పురపాలక అభివృద్ధికి సహ కరించిన సీఎం కేసీఆర్, రాష్ట్ర వ్యవసాయ శాఖ మం త్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు , సాయినాథ్, మేకల ఎల్లయ్య, సత్యనారాయణ మహేందర్ గౌడ్‌లు పాల్గొన్నారు.

నవతెలంగాణ

నాగర్‌కర్నూలు



నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు



తిమ్మాజీపేట: నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై పీడీ యాక్ట్ నమోదుచేసి కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి కమల్ కుమార్ హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలో ఉన్న విత్తన, ఎరువులు, పురుగుల మందుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి కమల్ కుమార్ స్థానిక ఎస్సై శంషోద్దీన్‌తో తనిఖీలు నిర్వహించారు. స్టాక్ ఎంత ఉంది.? బిల్ బుక్స్ నమోదు చేస్తున్నారా లేదా అని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వానాకాలంలో రైతులు నష్టపోయే విధంగా నకిలీ, కాలం చెల్లిన విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రైతులందరూ లైసెన్స్ ఉన్న దుకాణాల్లో మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలని సూచించారు.

తాడూర్ : మండలంలో మేడిపూర్‌లో బుధవారం న్యూ గణేష్ సీడ్స్ పెస్టిసైడ్, ఆగ్రోస్ రైతు సేవ కేంద్రాన్ని పోలీస్‌శాఖ, వ్యవసాయ శాఖ వారు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి శ్రీనివా సులు మాట్లాడుతూ.. విత్తనాలు అమ్మే ప్రతి దుకాణం విత్తన లైసెన్స్ కనపడే విధంగా ప్రదర్శించాలన్నారు. రైతులు కొనుగోలు చేసిన విత్తనాలు, మందు లకు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సాయి, రమేష్‌కుమార్, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి: మండలంలోని ఫర్టిలైజర్ షాపుల యజమానులు, విత్తనాలు గాని వాటికి సంబంధించిన ఇతరత్రా మందులు నకిలీ వాటిని అమ్మితే చట్టరీత్యా చర్యలు తప్పవని తాసిల్దార్ శ్రీనివాసులు, స్థానిక ఎస్సై రాము, మండల వ్యవసాయ అధికారి రమేష్ నాయకులు ఆకస్మిక తనకి చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాస్టరైజర్స్ షాప్ యజమానులు తప్పనిసరిగా ప్రతిరోజు స్టాక్ బోర్డును తేదీతో సహ విత్తనాల మందుల ధరలను పాటించాలని అలాగే రైతులు కొన్న వాటికి తప్పనిసరిగా రసీదులు ఇవ్వాలని షాపు యజమానులకు సూచించారు.



పెద్దకొత్తపల్లిలో..

గిరిజన అలాయ్ బలాయ్ విజయవంతం చేయండి

- మండల అధ్యక్షుడు ఆర్ శివశంకర్

నవతెలంగాణ- తెలకపల్లి

బీఎస్పీ ఆధ్వర్యంలో ఈనెల 31న జిల్లా కేంద్రంలో జరగబోయే గిరిజన అలయ్ బలయ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీఎస్పీ మండల అధ్యక్షుడు ఆర్ శివశంకర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని బోడ బండతండా, శివరాంపల్లి గ్రామాల్లో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సాయి గార్డెన్‌లో జరగబోయే గిరిజన అలయ్ బలయ్ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కో-ఆర్డినేటర్ డాక్టర్ వెంకట్ చౌహన్ నాయక్ వస్తున్నారని గిరిజనులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్య క్రమంలో మండల అధ్యక్షుడు వార్ శివశంకర్‌తోపాటు బీఎస్పీ నాయకులు మొగులాల్, రాజేష్, భాస్కర్, వట్టిపల్లి గ్రామ అధ్యక్షుడు సాయిలు, శ్రీకాంత్, మల్లేష్,వరప్రసాద్,శివ తదితరులు పాల్గొన్నారు.

నాటుసారా తరలిస్తున్న బైక్ స్వాధీనం

- ఎక్సైజ్ శాఖ ఎస్సై బాలరాజు



నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

నిషేధిత నాటుసారాను విక్రయించడానికి తరలిస్తున్న ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్‌శాఖ ఎస్సై బాలరాజు బుధవా రం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల పరిధిలోనీ పుల్జాలలో రూట్‌వాచ్ నిర్వహిస్తుండగా దేవదారి కుంట తాండకు చెందిన రాము తన ద్విచక్ర వాహనంపై 15లీటర్ల నాటుసారాను తరలిస్తూ ఆబ్కారీ సిబ్బందిని చూడగానే ద్విచక్ర వాహనాన్ని అక్కడే వదిలేసి పారిపోయాడని తెలిపారు. ద్విచక్ర వాహనాన్ని అదుపులోకి తీసుకొని దేవదారి కుంటతండా గ్రామవాసిపై కేసునమోదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సతీష్‌కుమార్, సిబ్బంది నవీన్, కానిస్టేబుల్ ఉషారాణి పాల్గొన్నారు.

సభను జయప్రదం చేయండి



నవ తెలంగాణ -కందనూలు

ఈ నెల 31న హైదరాబాద్ గోపనపల్లిలో సీఎం కేసీఆర్ బ్రాహ్మణ సదన్‌ను బ్రాహ్మణ జాతికిఅంకితం చేయబోతున్న సందర్భంగా బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో జరిగే సన్నాహక సభను జయప్రదం చేయాలని తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ సభ్యులు, జోషి గోపాల శర్మ కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గోపన్ పల్లిలో పదిఎకరాలలో కోట్ల రూపాయలు వెచ్చించి అన్ని హంగులు, సదుపాయాలతో బ్రాహ్మణ సదన్ నిర్మించారని, ఈ నెల 31న ఆ భవనాన్ని బ్రాహ్మణ జాతికి అంకితం చేయబో తు న్నారన్నారు. రాష్ట్ర బ్రాహ్మణ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొనా లని తెలిపారు. ఈ కార్యక్రమంలో భూదానం సుబ్బారావు, భీంసేన్ రావు, బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు రఘునాథ్‌రావు, జనరల్ సెక్రెటరీ దుర్గిశ్రీకాంత్, మురళీధర్‌రావు, దిలీప్, భరత్, రాజశేఖర్‌రావు, పి.సురేంద్ర రావు పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రాల తనిఖీ

ఉప్పునుంతల: మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్, తాసిల్దార్ శైలేంద్ర కుమార్ బుధవారం మండల పరిధిలోని ఏర్పాటుచేసిన ఉప్పు నుంతల, కంసానిపల్లి, కొరటికల్, వరి కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గిర్దావర్ రాజేశ్వర్‌రెడ్డి, సీఈవో కొత్త రవీందర్‌రావు, ఏఈవో మంజుల, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీపీ



పెద్దకొత్తపల్లి: మండలంలోని వెన్నచర్లలో జరిగిన మద్దని సుబ్బయ్య ఆహ్వానం మేరకు బుధవారం వారి కుమారుడి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి ఎంపీపీ సూర్య ప్రతాప్‌గౌడ్ దీవించారు. ఆయనతోపాటు గంట్రావుపల్లి సర్పంచ్ పగడాల చిన్నయ్య, వెన్నచర్ల మాజీ సింగిల్ విండో చైర్మన్ బాలస్వామి, వెన్నచర్ల ఎంపీటీసీ రవికుమార్, వెన్నచర్ల యువ నాయకులు బాలింగాచారి, జంగం పెద్దరాజు పాల్గొన్నారు.

కోడేరు: మండల పరిధిలోని బావాయిపల్లి, ఎత్తం గ్రామాలకు చెందిన పలువురి వివాహాల ఆహ్వానం మేరకు ఎస్‌వీఫౌండేషన్ చైర్మన్ నక్క వేణుగోపాల్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దశరథం యాదవ్, నాయకు లు, కార్యకర్తలు, యువకులు ఉన్నారు.

వంద కోట్లతో అభివృద్ధి పనులు..

- ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

నవతెలంగాణ- కల్వకుర్తి టౌన్

కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలో దాదాపు 100 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు స్థానిక ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. పట్టణంలోని వివిధ వార్డులలో రెండు కోట్ల రూపాయలతో చేపట్టిన సిసి రోడ్లు బుధవారం స్థానిక ప్రజా ప్రతిని ధులతో కలిసి ఆయన ప్రారంభించారు. పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నామని అన్నారు. సీసీ రోడ్ల నిర్మాణంతో పట్టణం రూపురేఖలే మారిపోయాయని ఎమ్మెల్యే గుర్తు చేశారు. పట్టణంలో తీర్మానం చేపట్టనున్న కాంపౌండ్ వాల్, స్మశాన వాటికల నిర్మాణానికి ఆయన మున్సిపల్ చైర్మన్ సత్యంతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు భోజిరెడ్డి, చైతన్య కిషోర్ రెడ్డి, సూర్య ప్రకాష్‌రావు, సింగిల్ విండో చైర్మన్ జనార్ధన్‌రెడ్డి, సౌజన్య మున్సిపల్ శాఖ అధికారులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

- మంత్రి గంగుల కమలాకర్

నవ తెలంగాణ -కందనూలు

వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని రాష్ట్ర పౌరసరఫరాలు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ సూచించారు. బుధవారం వరిధాన్యం కొనుగోలు ప్రక్రియపై జిల్లా కలెక్టర్లు అదనపు కలెక్టర్లు, పౌర సరఫరాల శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అకాల వర్షాలు వచ్చి రైతులు ఇబ్బం దులు పడుతున్నారని, రైతులకు ఇబ్బందులు కలుగకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఇందుకు కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు క్షేత్ర స్థాయిలో కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షించాలని సూచించారు. రైస్ మిల్లుల్లో లారీలు ఎక్కువ రోజులు నిల్వలేకుండా వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు అన్లోడింగ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు కేవలం లారీలను మాత్రమే కాకుండా ట్రాక్టర్లను సైతం ఉపయోగించుకోవాలని సూచించారు. ధాన్యం ఎఫ్‌సీఐ నిబంధనల మేరకు కొనుగోలు చేసి రైస్ మిల్లులకు పంపాలని తెలియజేశారు. మిల్లుల కు తడిసిన ధాన్యం ఎక్కువగా వస్తుందని, ఇతర రాష్ట్రాల నుంచి ఏ మాత్రం ధాన్యం రాకుండా చెక్‌పోస్టుల వద్ద కట్టుదిట్టం చేయాలని సూచించారు. రైస్ మి ల్లులలో ధాన్యం పెట్టుకోడానికి స్థలం సమస్య ఉంటే జిల్లాలోని ఇతర గోదాంలను తాత్కాలిక పద్ధతిలో అప్పగించి ధాన్యం నిల్వ చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ.. జిల్లాలో ఇప్పటికే 4,5538 మెట్రిక్‌టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. జిల్లాలో ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా సాగుతుందని, ప్రభుత్వం ద్వారా ఇచ్చిన సూచనలు పాటిస్తామని కలెక్టర్ మంత్రికి తెలియజేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ ఎస్. మోతిలాల్, జిల్లా పౌర సరఫరాల అధికారి మోహన్ బాబు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ బాల్రాజ్ పాల్గొన్నారు.



కాల్వ నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయాలి



నవతెలంగాణ- కల్వకుర్తి

కల్వకుర్తి ఎత్తిపోతల పథకం లో భాగంగా చేపట్టిన డీ 82 కాల్వ నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేసి చివరి ఆయకట్టుకు సాగునీరు అందించాలని స్థానిక ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కోరారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం కే ఎల్ ఐ అధికారులతో కాల్వ నిర్మాణ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డీటీటీ టు కాల్వ నిర్మాణ పనులకు అవసరమైన నిధులు ప్రభుత్వం మంజూరు చేసిందని ఆయన గుర్తు చేశారు. కేఎల్ఐ కాల్వలో భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం రూ. 15 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని ఆయన వివరించారు. పనులను వేగవంతం చేసి రైతులకు సాగునీరందేవి అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్ ఈ సత్యనారాయణ రెడ్డి, ఈ ఈ శ్రీకాంత్, డిప్యూటీ ఈఈ దేవన్న తదితరులు ఉన్నారు.

పంప్ హౌస్‌ను సందర్శించిన సీపీఎం బృందం

నవతెలంగాణ -కోడేరు

మండల పరిధిలోని తీలపల్లి సమీపంలోని పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల రిజర్వాయర్‌ను బుధవారం సీపీఎం రాష్ట్ర బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల సమగ్ర నిర్మాణ పనులకు పూర్తి నిధులను విడుదల చేయా ల న్నారు. అదేవిధంగా వారు పంప్ హౌస్ నిర్మాణ పనులను పరిశీలించారు. ప్ర భుత్వం పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పనులు పూర్తి చేయాలన్నారు. బృందంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ, రాష్ట్ర కమిటీ సభ్యులు సాగర్, భూపాల్, ధర్మ నాయక్, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్దం పర్వతాలు, కోడేరు మండల కార్యదర్శి పి నరసింహ పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

నవతెలంగాణ -కందనూలు

ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న శానిటేషన్ సెక్యూరిటీ గార్డ్ సూపర్వైజర్ కార్మికుల పెండింగ్ వేతనం తక్షణమే చెల్లించాలని ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల ఎదుట ఆందోళన చేపట్టారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమాదేవికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న శానిటేషన్ సెక్యూరిటీ సూపర్వైజర్ కార్మికులకు సంబంధిత ఏజెన్సీ గుత్తేదారు సకాలంలో వేతనాలు అందించడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. ముందే పెళ్లిలా సీజన్, మరోపక్క ఊరున బొడ్రాయి పండగ లాంటి గ్రామ దేవతల ఉత్సవాలు జరుగుతున్న ఈ నేపథ్యంలో వేతనాలు రాక కార్మికులు చాలా ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వాపోయారు. కార్మికులకు వేతనాలకు సంబంధించిన ప్రభుత్వ బడ్జెట్ పుష్కలంగా ఉన్న కార్మికుల చేతికి జీతాలు అందకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. కార్మికులకు పదినెలలు గడుస్తున్నా ఇప్పటికీ పీఎఫ్, ఈఎస్ఐ ఏజెన్సీ నిర్వాహకులు చెల్లిస్తున్నారో లేదో తెలియని దుస్థితి నెలకొన్నదని ధ్వజమెత్తారు. ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసిన అప్పుడు ఇప్పుడు అంటూ దాటవేస్తూ కాలయాపనాలు చేస్తున్నారన్నారు. పెండింగ్ వేతనాలు చెల్లించకపోతే కార్మికుల నిరవధిక ఆందోళనకు దిగాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి శివశంకర్, మెడికల్ కళాశాల కార్మికులు అన్నపూర్ణ, రేణుక, శ్వేత, అరుణ, రాణి, సుజాత, అంజనమ్మ, రేణుక, పావని, చెన్నమ్మ కృష్ణమ్మ, రామస్వామి, అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.



విటమిన్ "ఎ " కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి రవికుమార్

నవతెలంగాణ- తెలకపల్లి

కంటి చూపుకు ఎంతో తోడ్పడే విటమిన్ ఏ ప్రోగ్రాం విజయవంతం చేయాలని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి రవికుమార్ వైద్య ఆరోగ్య సిబ్బందికి సూచించారు. బుధవారం మండల పరిధిలోని ఆలేరు ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ నెల 25 నుంచి జూన్ 8 వరకు నిర్వహించే విటమిన్ "ఎ "కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో అంగన్వాడీ కేంద్రాల వారీగా మైక్రో యాక్షన్ ప్లాన్ తయారు చేసి ఎంఎల్ హెచ్‌పీ. ఏఎన్ఎం ఆశా అంగన్వాడీ టీచర్ కలిసి బృందంగా ఏర్పడి 9నెలలనుంచి 59నెలల చిన్నారులకు విటమిన్ ఏ సిరప్ వేసి కేసీఆర్ కిట్ పోర్టల్‌లో ఆన్లైన్ ద్వారా అప్డేట్ చేయాలని ఆయన ఆదేశించారు. విటమిన్ ఏ కంటిచూపుకు తోడ్పడే విటమిన్ రెటీనాలో వర్ణద్రవ్యాల్ని ఏర్పరచడానికి ఉపయోగపడుతుందని రోగనిరోధక శక్తి మెరుగుపడటానికి ఆరోగ్యకరమైన పునరుత్పత్తి వ్యవస్థ చర్మ ఆరోగ్యానికి విటమిన్ ఏ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన తెలిపారు. అనంతరం ఆరోగ్య ఉపకేంద్రంలో ఇమ్యూనైజేషన్ రికార్డులను ఆయన పరిశీలించారు. ఆయనతోపాటు డాక్టర్ శివరాజ్, డాక్టర్ నిఖిల్‌రెడ్డి, సాగర్, ఏఎన్ఎం ఏ నిరంజనమ్మ, లింగమ్మ, ఆశాకార్యకర్తలు మంజుల, పుష్పలత తదితరులు ఉన్నారు.



కొనసాగుతున్న వీవోఏల నిరవధిక సమ్మె

నవతెలంగాణ- తెలకపల్లి

వీవోఏల సమస్యలను వెంటనే పరిష్కరించి వారికి కనీస వేతనం నెలకు రూ. 26వేల రూపాయలు చెల్లించాలని సీపీఎం మండల కార్యదర్శి గోపాస్ లక్ష్మణ్ అన్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రంలో వీవోఏలు చేపట్టిన సమ్మె దీక్షలు బుధవారం 38వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన లక్ష్మణ్ మాట్లాడుతూ.. వీవోఏలు 18సంవత్సరాల నుంచి మహిళా సంఘాలకు ఆర్థికంగా, సామజికంగా సేవలు అందిస్తున్న వారికి కనీస వేతనం కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి వీవోఏల న్యాయబద్ధమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి గోపాస్ లక్ష్మణ్‌తోపాటు వీవోఏల మండల అధ్యక్షరాలు నాగలక్ష్మి, కార్యదర్శి సుధ, కో-శాధికారి మల్లేష్, ఖాజాజి, నీలమ్మ, పరహాతు బేగం, గిరిజ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తాడూరు: వీవోఏలకు కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అంతటి కాశన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఐకేపీ, వీవోఏల సమస్యలపై మహిళా మండలి సమైక్య ఎదుట నిరసన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. వారికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పనిభారం తగ్గించాలని, ప్రమాద బీమా రూ.10 లక్షలు ఇవ్వాలని, ఆన్లైన్ పనులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వీవోఏల సమస్యలు వెంటనే పరిష్కరించాలని పరిష్కరించకపోతే ఈ సమ్మె నిరవధికంగా కొనసాగుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ వెంకటస్వామి, జ్యోత్స్న రజిత, సుధాకర్, జాఫర్, మాదవి, కల్పన, పద్మ, కృష్ణవేణి, భారతి పాల్గొన్నారు.



ముగిసిన జిల్లా స్థాయి క్రీడాపోటీలు



నవతెలంగాణ -కందనూనూలు

సీఎం కప్' పోటీలు క్రీడాకారుల్లో ఫుల్ జోష్ నింపాయి. మండల స్థాయిలో ప్రతిభచూపిన వారితో బుధవారం సాయంత్రం జిల్లాకేంద్రాలో జిల్లాస్థాయి టోర్నమెంట్లు ముగిశాయి. ఈ పోటీలు 86 జట్లతో అట్టహాసంగా మూడు రోజుల పాటు సాగిన క్రీడా పండుగలో వెయ్యి మంది పాల్గొననున్నారు. గ్రామీణ క్రీడాకారుల్లో ప్రతిభను వెలికితీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ టోర్నీ నిర్వహిస్తోందని జిల్లా రెవెన్యూ ఆదనపు కలెక్టర్ సభావట్ మోతిలాల్ అన్నారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో జిల్లా స్థాయిలో వాలీబాల్, అథ్లెటిక్, ఫుట్‌బాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ పోటీలు జరిగాయి. ప్రతిభ చూపిన క్రీడాకారులతో రాష్ట్రస్థాయిలో 11 క్రీడాంశాలలో పాల్గొనేందుకు 21 జట్లను ఎంపిక చేశారు. ఈ నెల 28న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లా నుంచి విద్యార్థులు క్రీడా ప్రతిభను చూపనున్నారు. సీఎం కప్ ముగింపు సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ ఎస్ మోతిలాల్ హాజరై ఆయన మాట్లాడుతూ.. మూడు రోజులపాటు జిల్లా స్థాయి క్రీడలను ఘనంగా నిర్వహించిన జిల్లా యువజన క్రీడల శాఖ అధికారిని ఆయన అభినందించారు. వివిధ క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి నటరాజ్, స్కూల్ గేమ్ ఫెడరేషన్ కార్యదర్శి పాండు, ఒలంపిక్ రాష్ట్రస్థాయి అబ్జర్వర్ యాదయ్య గౌడ్, వ్యాయామ ఉపాధ్యాయులు సీతారాం నాయక్, నిరంజన్, సామ రమేష్, శేఖర్ బాబు, సుభాషిని, రామన్ గౌడ్, శిరీష స్వరూప చంద్రకళ మల్లయ్య పర్వతాలు, జ్ఞానేశ్వరి, వెంకటేష్, సూర్యనారాయణ వెంకటేశ్వర శెట్టి పాల్గొన్నారు.

నకిలీ ఇన్సూరెన్స్‌దారులను అడ్డుకున్న యువకులు

పెద్దకొత్తపల్లి: మండల పరిధిలోని సాతాపూర్‌లో బుధవారం గుర్తుతెలియని వ్యక్తులు వచ్చి రైతుల దగ్గర కంపెనీల పేరు చెప్పి 500 రూపాయలు చెల్లిస్తే మీకు ఇన్సూరెన్స్ లభిస్తుందని అబద్ధపు మాటలు చెప్పి ఇన్సూరెన్స్ చేయించడానికి ప్రయత్నించారు. గ్రామస్తులు, గ్రామంలోని మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుజ్జల పరమేష్‌కు మరికొంతమంది యువకులకు విషయాన్ని తెలుపగా వారు నకిలీ కంపెనీల అధికారులను వివరాలు అడగగా పొంతన లేని సమా ధానాలు చెప్పడంతో అనుమానం వచ్చి మండల వ్యవసాయ అధికారి రమేష్ నాయక్ ఫోన్ చేసి అడగగా మాకు కంపెనీల నుంచి ఎలాంటి ఆర్డర్లు రాలేదని తెలియజేసినట్లు ఆయన తెలిపారు. నకిలీ కంపెనీతో వచ్చిన వారి వివరాలు, ఫోటోలు తీసి మందలించి గ్రామం నుంచి పంపించినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రభుత్వ ఆస్పత్రిలోనే మెరుగైన వైద్యం

- జిల్లా వైద్య,అధికారి డాక్టర్ సుధాకర్ లాల్
- పీహెచ్‌సీల ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ - తెలకపల్లి

ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తున్నామని ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఓపీల సంఖ్య పెరిగిందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధాకర్ లాల్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని పెద్దూరు, ఆలేరు, బొప్పల్లి, గ్రామాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ వైద్య ఆరోగ్య సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు రోగుల కు అందు బాటులో ఉండాలని వైద్య సిబ్బందికి సూచించారు. అనంతరం పలు రికార్డులను పరిశీలించారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని సబ్ సెంటర్లలో వ్యాక్సినేషన్ పరిశీలించారు గర్భిణీలకు చిన్నారులకు అందుతున్న సేవలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. విధుల్లో ఎలాంటి అలసత్వం వహించరాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యు నైజేషన్ అధికారి డాక్టర్ రవి కుమార్, కంటి వెలుగు ప్రోగ్రాం అధికారి డాక్టర్ ప్రదీప్ వైద్య అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

పందులను పరిసర ప్రాంతాల నుంచి తరలించాలి

- మున్సిపల్ కమిషనర్ జయంత్ కుమార్ రెడ్డి



నవ తెలంగాణ- కందనూలు

పట్టణంలోని పందులను పరిసర ప్రాంతాల నుంచి తరలించాలని మున్సిపల్ కమిషనర్ జయం కుమార్ రెడ్డి పందుల యజమానులకు సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో పందుల యజమానులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పట్టణంలోని వీధుల్లో పందులు విచ్చలవిడిగా తిరుగుతున్నాయని. వాటితో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. పందులను నివారించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని వారికి సూచించారు. లేని పక్షంలో మున్సిపల్ కార్యాలయం నుంచి పందులను పట్టుకుంటామని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పురపాలక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

త్వరగా పనులు పూర్తి చేయాలి

- ఎంపీపీ కొమ్ము మధు



నవతెలంగాణ -తెలకపల్లి

తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యా సౌకర్యాలను అందించడమే సీఎం కేసీఆర్ లక్ష్యమని ఎంపీపీ కొమ్ము మధు అన్నారు బుధవారం మండల పరిధిలోని గౌరెడ్డిపల్లిలోని ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మనఊరు -మనబడి కింద పాఠశాలలో జరుగుతున్న పనుల పురోగతిని పరిశీలించారు. పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయవలసిందిగా పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ లకు సూచించారు. పాఠశాలలో మనఊరు -మనబడి కార్యక్రమం కింద జరుగుతున్న పనులు తుదిదశకు వచ్చాయని త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొమ్ము మధుతోపాటు గ్రామ సర్పంచ్ సి వెంకట్ రెడ్డి, ఏఈ మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాన్ని ఉచితంగా అందించాలి



బల్మూరు: భారత రాజ్యాంగ గ్రంథాన్ని పౌరులందరికీ ఉచితంగా అందించాలని ధర్మ సమాజ పార్టీ ఆధ్వర్యంలో గురువారం తాసిల్దార్ కార్యాల యంలో వినతిపత్రం అందజేశారు. గతంలో ఈ విషయమై వినతిపత్రం ఇచ్చినప్పటికీ స్పందన లేకపోవడంతో రెండోసారి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ విషయంపై ప్రభుత్వం నుంచి ధర్మసమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు సాయి మహరాజ్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం, అలాంటి గ్రంథం పట్ల నూటికి 90 శాతం ప్రజలకు అవగాహన లేకనే పార్లమెంటరీ, ప్రజాస్వామ్యం విఫలమైపోతుందన్నారు. దీంతో ప్రజా జీవితం అన్ని రంగాలలో అభివృద్ధి లేక అధోగతి పాలవుతున్నారన్నారు. ప్రజలందరికీ "భారత రాజ్యాంగం" గ్రంథం ఉచితంగా పంపిణీ చేయమని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలని ధర్మసమాజ్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ మండల నాయకులు భాస్కర్, శేఖర్, బాలరాజు, విష్ణు, రాజేష్, బాలు, మధు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవం

నవతెలంగాణ- ఉప్పునుంతల



మండలం పెనిమిళ్ల గ్రామంలో బుధవారం బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బొడ్రాయి పునః ప్రతిష్టాపనోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పాల్గొని పూజలు చేశారు. అనంతరం ప్రజలు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ శ్రీ జక్కా చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచ్ కట్ట వెంకటయ్య, ఎం.విజేపాల్ రెడ్డి, ఉపసర్పంచ్ స్వాతి, అశోక్‌గౌడ్, కమిటీ సభ్యులు నాగార్జునరెడ్డి, ఆకుల రాజు, కొత్ర విజయ్, బి.అంజి, సత్యనా రాయణ, పి శ్రీనుయాదవ్, లింగంపల్లి సుల్తాన్, పి సాయిలు, పసుల శేఖ ర్, తిరుపతయ్య, వెంకటయ్య, శ్రీశైలం యాదయ్య, రాకేష్, లచ్చయ్య యా దవ్, శ్రీను గౌడ్, ఉస్సేన్, వలి రఫీలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఎన్. ఉమాహారతిని అభినందించిన ఎమ్మెల్యే



నారాయణపేట టౌన్ : నారాయణపేట జిల్లా ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు కూతురు నూకల ఉమా హారతి యూపీఎస్సీ ఫలితాల్లో ఆల్ ఇండియా మూడో ర్యాంక్ సాధించి ఐఏఎస్‌గా ఎంపికైన సందర్భంగా నారాయణపేట ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డిని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉమా హారతికి శుభాకాంక్షలు తెలిపి పెన్ బహుమతిగా అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నారాయణపేట జిల్లా పేరును తెలంగాణ పేరును యావత్ భారతదేశం మొత్తం తెలిసేల చేసినందుకు గర్వంగా ఉంది అని ఎమ్మెల్యే అన్నారు.

ప్రతిగింజను కొనుగోలు చేస్తాం

- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్



ధరూర్/నారాయణపేట టౌన్ : రైతుల నుంచి చివరి గింజ వరకు మద్దతు ధరపై ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. బుధవారం హైదరాబాద్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర పౌర సర ఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, పౌర సరఫరాల సంస్థ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్, పౌర సరఫరాల కమిషనర్ తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో ధాన్యం కొనుగోలు అంశంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్లు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న చర్యల కారణంగా పంట విస్తీర్ణం విపరీతంగా పెరిగిందని, ధాన్యం దిగుబడి బాగా పెరిగిందని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశంలో జిల్లా కలెక్టర్లు, అధికారులు తీసుకున్న చర్యల కారణంగా గత సంవత్సరం కంటే అధికంగా ధాన్యం కొనుగోలు చేశామని, అయినప్పటికీ క్షేత్రస్థాయిలో తప్పుడు ప్రచారాలు జరుగుతున్నాయని తెలిపారు. గత సంవత్సరంలో 4.5 లక్షల రైతుల నుంచి 28 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తే ఈ సంవత్సరం మే 23 నాటికి 6.4 లక్షల రైతుల నుంచి 38 లక్షల 50 వేల మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని కొనుగోలు చేశామని. గత సంవత్సరం కంటే అధికంగా 450 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని తెలిపారు. జిల్లాలో కురిసిన అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని సైతం రైతులు నష్ట పోవద్దనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు కొనుగోలు చేశామని తెలిపారు. జిల్లాలలో రైస్ మిల్లుల వద్ద ధాన్యం దిగుబడికి స్థల సమస్య ఉందని, దీంతో లారీల మూమెంట్, మిల్లుల వద్ద ధాన్యం దిగుబడి ఆలస్యం అవుతుందని, దీనిని నివారించేందుకు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని గోడౌన్లో భద్రపరచాలని, జిల్లాలో గోడౌన్‌లను గుర్తించాలని ఆదేశించారు. రైస్ మిల్లుల వద్ద లోడింగ్, అన్లోడింగ్ సమస్య రాకుండా అధిక సంఖ్యలో హమాలీలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. జిల్లాల వారీగా అవసరమైతే లారీల సంఖ్యను పెంచాలని రైతుల వద్ద చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లాలో ఇప్పటివరకు 6 వేల 800 వందల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని పేర్కొన్నారు. మరో 30 వేల వరకు మెట్రిక్ టన్నుల వరకు కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలు మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు లక్షా 59 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, మరో 90 వేల మెట్రిక్ టన్నుల వరకు కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. రైస్ మిల్లుల వద్ద ధాన్యం దిగుబడి సమస్య రాకుండా అలాట్ చేసిన రైస్ మిల్లులు తప్పనిసరిగా ధాన్యం దిగుమతి చేసుకునేలా ప్రత్యేక అధికారులను నియమించి పర్యవేక్షిస్తున్నామని, రైస్ మిల్లుల వద్ద స్థల సమస్య ఉంటే ప్రత్యామ్నాయ స్థలాల ఎంపిక చేపడుతామన్నారు. ప్రస్తుతానికి రైస్ మిల్లుల వద్ద అందుబాటులో ఉన్న స్థలంలో ధాన్యం దిగుబడి చేస్తున్నామని పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షిస్తూ జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు అలాట్ చేసిన రైస్ మిల్లులకు తప్పనిసరిగా ధాన్యం పంపాలని, రైస్ మిల్లులలో ఉన్న స్థలంలో ధాన్యం దిగుబడి చేసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కొనుగోలు ఆగకుండా ప్రతిరోజు జరిగే విధంగా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయా జిల్లాల పౌర సర ఫరాల శాఖ అధికారులు హతిరం, రేవతి, డీఎం ప్రసాదరావు, కనకయ్య, ఖిజిత్, డీ.ఎస్. ఓ. శివ ప్రసాద్ రెడ్డి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

వేసవిలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి

- లైఫ్‌చేంజ్ ఫౌండేషన్ టీం



ధరూరు : జోగులాంబ గద్వాల్ జిల్లాలోని గద్వాల మండలంలో అనంతపురం గ్రామంలో బుధవారం లైఫ్ చేంజ్ ఫౌండేషన్ టీం ఆధ్వర్యంలో ఆరోగ్యం, పరిశుభ్రత, పర్యావరణంపై అవగాహన కల్పించారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉంది గనుక ప్రతీ ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలన్నారు. బయటికి వెళ్లినపుడు ఉప్పు కలిపిన మజ్జిగ, నిమ్మరసం తాగాలని, రోజుకీ నాలుగు లేదా ఐదు లీటర్ల నీరు తీసుకోవాలన్నారు. ఎండలో ప్రయాణం చేసేటపుడు గొడుగు, టోపీ వినియోగించాలని, అదేవిధంగా ఉపాధి హామీ పనులో పిల్లలను ఎవరు కూడా పనిలో పెటుకోకుడదని పేర్కొన్నారు.బాల కార్మికులను, బాల్య వివాహాలను నిర్మూలించాలన్నారు. మహిళల సంరక్షణకు షీ టీమ్స్, భరోసా తదితర సంస్థలు పని చేస్తున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో లైఫ్ చేంజ్ ఫౌండేషన్ ఫౌండర్ పరుషరాముడు,జిల్లా కో ఆర్డినేటర్ లక్ష్మీనారాయణ , టీమ్ సభ్యుడు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి



ఊట్కూర్ : భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సీఎస్‌సీ హెల్త్ కేర్ జిల్లా కో ఆర్డినేటర్ అబ్దుల్ నయ్యూం అన్నారు. బుధవారం కార్మిక శాఖ ఆధ్వర్యంలో మండలంలోని మొగుంపూర్‌లోని వైద్య శిబిరాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతు కూలి సంఘం మండల అధ్యక్షులు చెన్నప్ప , పీఎస్సీ హెల్త్ కేర్ జిల్లా కో ఆర్డినేటర్ మాట్లాడుతూ వైద్య శిబిరంలో లేబర్ కార్డు ఉన్నవారికి 50 రకాల వైద్య పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు. గుర్తింపు కార్డు లేని వారు వెంటనే లేబర్ శాఖ వారిని సంప్రదించి గుర్తింపు కార్డు పొందాలని సూచించారు. గుర్తింపు కార్డు ద్వారా పొందే లాభాలను వివరించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుశీలమ్మ , వార్డు మెంబర్లు , వైద్యసిబ్బంది , భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

వాల్మీకుల సంక్షేమానికి .. ఫెడరేషన్ ఏర్పాటు చేయాలి

- నడిగడ్డ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు



గట్టు : తెలంగాణ రాష్ట్రంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోనే అత్యధికంగా ఉన్న వాల్మీకిబోయలకు ప్రత్యేక ఫెడరేషన్ ఏర్పాటు చేయాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి గట్టు మండల అధ్యక్షుడు బలరాం కోరారు. బుధవారం నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో స్థానిక తాహసీల్దార్ కార్యాలయంలో అర్.ఐ కరీంకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత ప్రభుత్వము రాష్ట్రంలోని కుల వృత్తుల ఆధారంగా ఆయా కులాల సంక్షేమానికి పలు పథకాలను ప్రవేశపెట్టిందన్నారు.ఎలాంటి ప్రత్యేక వృత్తి లేని వాల్మీకి బోయలకు ఎలాంటి సంక్షేమ పథకాన్ని అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రత్యేక ఫెడరేషన్ ద్వారా నిధులు కేటాయించి, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి రెండు లక్షలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు వెంకట్రాములు,మండల మహిళా నాయకురాలు మహాలక్ష్మీ,మండల ఉపాధ్యక్షులు దయాకర్, కార్యదర్శి నరేశ్, నాయకులు రాములు, జమ్మన్న, ఉలిగెప్ప,కొండన్న, రాము, ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు, కార్యదర్శి రాము,కె.టి.దొడ్డి మండల నాయకులు అంజి, పవన్ , మల్దకల్ మండల నాయకులు లక్ష్మన్న తదిత రులు పాల్గొన్నారు.

హజ్ యాత్రకు వెళ్లే వారికి వ్యాక్సినేషన్



నారాయణపేట టౌన్ : జిల్లా కేంద్రంలోని ఉర్దూ భవన్లో హజ్ యాత్రకు వెళ్లే వారికి బుధవారం మెడికల్ క్యాంపు వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఎస్ఆర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హజ్ యాత్ర వెళ్లడం ముస్లిం సోదరులకు పుణ్యఫలం అని, జీవితంలో ప్రతి ముస్లిం ఒక్కసారైనా హజ్ యాత్ర చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎం అండ్ హెచ్ వో డాక్టర్ రామ్ మనోహర్ రావు, డాక్టర్ శైలజ, సువ్వి శేషమ్మ, 23వ వార్డు కౌన్సిలర్ తకి చాంద్, అమీరుద్దీన్, అబ్బుస్ సలీం, బీఆర్ఎస్ నాయకులు, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఘన సన్మానం

గట్టు : 8 వ తరగతి విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన నేషనల్ మినిస్ కం మెరిట్ స్కాలర్షిప్ పరీక్షల ఇందువాసి జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంబీ వీరేశ్ , నాయిని రజిత , వీరేశ్‌లు అర్హత సాధించారు ఈ సందర్భంగా శాట్స్ చైర్మన్ డాక్టర్ ఆంజనేయులు గౌడ్ ఆదేశాల మేరకు..జై నడిగడ్డ యువత ఆధ్వర్యంలోని సిల్క్స్‌తో పాటు శాలువాతో విద్యార్థులను ఘన సన్మానించారు. ఈ కార్యక్ర మంలో సర్పంచ్, ఉపసర్పంచ్, ఎంపీటీసీ, జై నడిగడ్డ యువత నాయకులు, జై నడిగడ్డ యువత , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

శుభకార్యాలు, వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే

ధరూరు : గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల లో మార్లబీడు గ్రామంలో, మండలంలోని వివిధ గ్రామంలోని జరిగిన పలు వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి కానుకను అందజేశారు. మండలంలోని ఇందుహిసి గ్రామంలో నామకరణ మహోత్సవంలో పాల్గొని చిన్నారికి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ, ఎంపీపీ విజయ్, మండలం సర్పంచులు సంఘం అధ్యక్షుడు హనుమంతు నాయుడు, సర్పంచ్లు ప్రవీణ్, సిద్ధ రామప్ప, ఎంపీటీసీ రంగస్వామి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కురుమన్న, అలీ, శ్రీరాములు, శ్రీనివాస్ రెడ్డి, ఆనంద్, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో గొంగళ్ల రంజిత్ కుమార్

ధరూరు : జోగులాబ గద్వాల, జమ్మిచేడు, వెంకటోపల్లె, విఠలపురం,రాయపురం, మార్ల బీడు,నీలహళ్లి గ్రామాలలో జరిగిన వివిధ వివాహ కార్యక్రమాల్లో గొంగళ్ల రంజిత్ కుమార్ పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా కార్యదర్శి లవన్నగద్వాల మండల సమన్వయకర్త శ్రీనివాస్ యాదవ్,మల్దకల్ మండల కార్యదర్శి తిమ్మప్ప,జిల్లా నాయకులు రంగస్వామి మల్దకల్, గోపాల్, చిన్నా రాముడు, సుదర్శన్, దొడ్డన్న, భూపతి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటుకు ధీటుగా అంగన్వాడీ ప్రీ స్కూల్స్ : కలెక్టర్



నారాయణపేట టౌన్ : ప్రైవేటు స్కూళ్లకు ధీటుగా అంగన్వాడీ ప్రీ స్కూల్ ప్రవేశపెట్టడం జరిగిందని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం నారాయణపేట పట్టణంలో మహిళ శిశు సంక్షేమ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సమగ్ర శిశువు అభివృద్ధి పథకం ద్వారా ఏర్పాటు చేసిన అంగన్వాడీ ప్రీ స్కూల్‌లో స్థానిక ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి తో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 150 మంది విద్యార్థులు, ఏడుగురు టీచర్లతో ప్రీ స్కూల్ కొనసాగుతుందని తెలిపారు. విద్యార్థులు ప్రతిరోజు రావడానికి బస్సు సౌకర్యం కల్పించినట్లు కలెక్టర్ తెలిపారు. చిన్నారులు అంగన్వాడీ ప్రీస్కూల్ సద్వినియోగం చేసుకొని నాణ్యమైన విద్యను పొందాలని కలెక్టర్ విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో ఎక్కడా లేనివిధంగా అంగన్వాడీ ప్రీ స్కూల్ ఏర్పాటు చేసి ప్రైవేట్ స్కూళ్లకు దీటుగా బోధన చేస్తున్నట్లు తెలిపారు. ప్రీస్కూల్లో బోధించే ఉపాధ్యాయులకు హైదరాబాదులోని ఆంధ్ర సభకు టై అప్ చేసినం మంచి విద్యాబోధన గావించేందుకు శిక్షణ ఇస్తారని తెలిపారు. ఈ సంవత్సరం 100 మందిని చేర్చుకోవాలని డీ.డబ్ల్యూ ఓను ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రతి వార్డు నుంచి విద్యార్థులు చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థుల మంచి భవిష్యత్‌కు అంగన్వాడీ ప్రీ స్కూల్స్ ఎంతో ఉపయోగపడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెల్ఫేర్ అధికారి వేణుగోపాల్, సీడబ్ల్యూసీ చైర్మన్ అశోక్, మున్సిపల్ చైర్ పర్సన్ జీ. అనసుయ, ఏఎంసీ చైర్‌పర్సన్ ఎం. జ్యోతి రాజు, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మూడు రోజుల్లో నివేదిక ఇవ్వాలి

- కలెక్టర్ వల్లూరు క్రాంతి



ధరూర్ : జిల్లాలో అలంపూర్ నియోజకవర్గం లో 2009లో వచ్చిన వరదల కారణంగా అలంపూర్ పట్టణంలో ఇండ్లు కోల్పోయిన వారికీ పంపిణీ చేసిన ఇళ్ల పట్టాదారుల విచారణ మూడు రోజులలో పూర్తిచేసి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అలంపూర్ మున్సిపల్ కమిషనర్, ఆర్ డీ ఓ ను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ సమావేశపు హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ అలంపూర్ పట్టణంలో 2009 లో సంభవించిన వరదల కారణంగా ఇళ్ల పట్టాలు పొందిన 593 మంది లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పూర్తి స్థాయిలో విచారణ చేసి నివేదిక పంపాలని అధికారులను ఆదేశించారు. మొత్తం ఎనిమిది టీంలు ఏర్పాటు చేశామని, టీంలు పట్టణంలోని వార్డుల వారీగా పట్టా దారుడు ఇంటికి వెళ్లి విచారణ చేయాలన్నారు. లబ్ధిదారునికి సొంతగృహమా, అద్దె గృహమా తెలుసుకోవాలన్నారు. కుటుంబ సభ్యుల సంఖ్య ఒకే ఇంటిలో రెండు పట్టాలు పొంది ఉంటే వాటి వివరాలు సేకరించాలన్నారు. పట్టా పొందిన లబ్ధిదారుడు మరణించి ఉంటే లీగల్ సర్టిఫికెట్ తీసుకోవాలన్నారు. పట్టణంలో ఇంకా ఎక్కడైనా వారికి ఇళ్ల పట్టాలు ఇచ్చారా అని తెలుసుకోవాలని ఆదేశించారు. పట్టాలు ఇచ్చారు, కాని పొసిషన్ చూపించలేనందున లబ్ధిదారులతో సౌమ్యంగా మాట్లాడుతూ వారి కుటుంబ వివరాలు,ఆధార్ నెంబర్,మొబైల్ నెంబర్, కులం, వృత్తి ప్రభుత్వ ఉద్యోగి అయితే పూర్తి వివరాలు నమోదు చేయాలన్నారు. మూడు రోజులలో పూర్తిస్థాయిలో విచారణ చేసి అట్టి నివేదికను పంపాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీవో రాములు, అలంపూర్ మున్సిపల్ కమిషనర్ దయానంద్, తాహసీల్దార్ సుభాష్ నాయుడు, ఎంపీడీవోలు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇటింటికీ నీరందించేలా చర్యలు తీసుకోవాలి

ఇంటింటికీ మిషన్ భగీరథ నీరు అందించేలా మున్సిపల్ అధికారులు, మిషన్ భగీరథ అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదేశించారు. బుధవారం కలెక్టర్ చాంబర్‌లో మిషన్ భగీరథ అధికారులతో అలంపూర్ పట్టణ పరిధి లో మిషన్ భగీరథ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అలంపూర్ పట్టణంలోని ఇంటింటికీ మిషన్ భగీరథ నీరు అందుతున్నాయా లేదా వార్డుల వారీగా పర్యటించి గుర్తించాలన్నారు. పట్టణంలో కంట్రోల్ వాల్స్ తొలగించారని వాటిని గుర్తించి మళ్లీ ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఏఈ భీమేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ దయానంద్, ఏఈ మేఘనాథ్ పాల్గొన్నారు.

తుమ్మిళ్ల ఎత్తిపోతల రిజర్వాయర్లు పూర్తయ్యేదెప్పుడు?

- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్



ఇటిక్యాల : ఆర్డీఎస్ ఆయకట్టుకు గుండెకాయ లాంటి తుమ్మిళ్ల ఎత్తిపోతల పరిధిలోని కీలకమైన మల్లమ్మకుంట, జూలకల్, వల్లూరు రిజర్వాయర్లను ఎప్పుడు పూర్తి చేస్తారో నడిగడ్డ ప్రజలకు సీఎం కేసీఆర్ సమాధానం చెప్పాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని ఎర్రవల్లి చౌరస్తాలో బీఎస్పీ పార్టీ జిల్లా ఇన్‌చార్జ్ ఎం. జి కృష్ణ స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేస్తానని నడిగడ్డ ప్రజలకు మాయమాటలు చెప్పిన కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత మోసం చేశాడని విమర్శించారు. సీఎం కేసీఆర్ స్వయంగా మల్లమ్మకుంట రిజర్వాయర్ నిర్మాణానికి జీ.ఓ జారీ చేసినా పూర్తి కాలేదన్నారు. నడిగడ్డ రైతులు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న తుమ్మిళ్ల పరిధిలోని ఆర్డీఎస్ కాలువలు పూర్తి చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. సీఎం కేసీఆర్ ప్రగతి భవన్, ఫామ్ హౌస్ వీడి ప్రజా సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గమైన గజ్వేల్ లో ప్రతి ఊరుకి డబల్ బెడ్ రూంలు ఇచ్చిన కేసీఆర్ అలంపూర్‌కు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. గజ్వేల్ లో 656 కోట్లు, సిద్దిపేటలో 714 కోట్లు ఖర్చు చేసిన కేసీఆర్ అలంపూర్ అభివృద్ధికి తొమ్మిది ఏళ్లలో కేవలం 20 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని మండిపడ్డారు. అలంపూర్ పై ముఖ్యమంత్రికి ఎందుకింత వివక్షని ఆయన అన్నారు. అలంపూర్ అభివృద్ధికి ఎన్ని నిధులు ఖర్చు చేశారో తాను చర్చకు సిద్ధమని సవాలు విసిరారు. తెలంగాణలో ఏం సాధించారని కేసీఆర్ దశాబ్ది ఉత్సవాలు జరుపుతున్నారని విమర్శించారు. కేసీఆర్ పాలనలో ప్రజలకు ఒరిగిందేమి లేదన్న ఆయన కేవలం కల్వకుంట్ల కుటుంబం మాత్రం తెలంగాణను దోపిడీ చేసిందన్నారు. విష వ్యర్థాలు వెదజల్లుతూ ప్రజలను అనారోగ్యం పాలు చేస్తున్న జింకలపల్లి ఎస్ఎన్ఎస్ స్టార్చ్ కంపెనీ కంపెనీని తక్షణమే మూసివేయాలని డిమాండ్ చేశారు. అలంపూర్ నియోజకవర్గంలో చాలా గ్రామాలకు బస్సులు లేక విద్యార్థులు, మహిళలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారని తెలిపారు. అలంపూర్ ప్రాంతానికి చెందిన దివంగత దళిత ఐఏఎస్ జి.కృష్ణయ్య బీహార్ లో ఆనంద్ మోహన్ చేతిలో హత్యకు గురైతే హంతకుడిని విడుదల చేయొద్దని బీహార్ ప్రభుత్వానికి లేఖ రాయడానికి సీఎంకి తీరిక లేదని విమర్శించారు. 125 అడుగులు డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు కేవలం దళితుల ఓట్లను కొల్లగొట్టేందుకేనని ఆరోపించారు. ఈ సమావేశంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఎం.సీ కేశవరావు, బీఎస్పీ పార్టీ సీనియర్ నాయకులు మహేష్, సుంకన్న, కనకం బాబు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న 'కంటివెలుగు '



గట్టు : మండలంలో కంటి వెలుగు కార్యక్రమం అలూర్ , బాల్గేర , తుమ్మల చేరువులో బుధవారం ఫ్లాట్ 408 మందిని పరిశీలించారు. 30మందికి అద్దాలు అందజేశారు. 35 మందికి ఆర్డర్ గ్లాసుల కోసం పంపించారు. ఈ కార్యక్రమంలో అలూర్ నందు, డాక్టర్ తిమ్మప్ప , ఏఎన్ఎం భారతి, ఆశా కార్యకర్తలు, సాయి చరణ్ సూపర్వైజర్ ఏఎన్ఎం కేజియ , తుమ్మల చేరువులో డాక్టర్ సమీరా కౌసర్ బాలమ రావెల ఆశాలు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

నారాయణపేట టౌన్ : నారాయణపేట జిల్లా కేంద్రంలోని సెంటర్ చౌక్‌లో1981-83 ఇంటర్ గ్రూపు వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంలో 4వ విడత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని అడిషినల్ ఎస్పీ నాగేంద్రుడు బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్, నిర్వహణ కమిటీ సభ్యులు సాయబాబ, సత్యనారాయణరెడ్డి, జగదీష్, బీవీఎన్ రెడ్డి, మేల్గిరి కాంబ్లే , బాలగారి నారాయణ, కన్నె దేవన్న, రాజు కార్మంగీ తదితరులు పాల్గొన్నారు.

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎంపీపీ



గట్టు : మహిళలు పీఎంఎఫ్ఎంఈ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ విజయ్ కుమార్ సూచించారు. బుధవారం మండలంలోని మాచర్ల గ్రామానికి చెందిన మార్గరెట్ ప్రకాష్ రొట్టెల మిషన్, శ్రీదేవి శివ పిండి,కారం గిర్నిలను ఎంపీపీ విజయ్ కుమార్, జెడ్పీటీసీ బాసు శ్యామలహనుమంతునాయుడు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ 35శాతం సబ్సిడీతో రుణాలు తీసుకొని చిరు వ్యాపారాలు నిర్వహించుకోవాలని ఆసక్తి ఉన్న మహిళలు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్ డీ ఓ పీడీ ఉమాదేవి, ఎల్‌డీఎం అయ్యప్పరెడ్డి , యూ నియన్ బ్యాంక్ మాచర్ల మేనేజర్ పార్థీవన్, మాచర్ల సర్పంచ్ సిద్ధి రామప్ప , మైనార్టీ మండల అధ్యక్షుడు మహమ్మద్ అలీ, ఏపీఎం భీమన్న , సీసీ శివ కుమార్ , జయాకర్, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

15వరోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు



నారాయణపేట టౌన్ : కోటకొండను మండలంగా ప్రకటించాలని కోటకొండ మండల సాధన సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారానికి 15వ రోజుకు చేరుకున్నాయి. బుధవారం రోజు దీక్షలో ఉటకుంటా తండాకు చెందిన వెంకటేశ్ నాయాక్ అధ్యక్షతన ఆ ప్రాంత ప్రజలందరూ దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పాలన అభివృధి వికేంద్రీకరణకు రాష్ట్ర ప్రభుత్వం చిన్న జిల్లాలు, చిన్న మండలాలు ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. నారాయణపేట మండంలోనే అతిపెద్ద గ్రామం, వెనుక బాటుకు గురైన ప్రాంతమైన కోటకొండను మండల కేంద్రంగా ప్రకటించాలని కోరారు. మండలం ఏర్పాటు కోసం ఎన్నో ఉద్యమాలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇంత వరకు ప్రకటన రాలేదని వెంటనే ఈ ప్రాంతాన్ని మండలకేంద్రంగా ప్రకటించే విధంగా ఎమ్మెల్యే ఎస్ఆర్ రెడ్డి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ కేంద్ర ప్రభుత్వ న్యాయ సలహా దారు రఘువీర్ యాదవ్, కంచే శ్రీనివాసులు మండల సాధన సమితి కో కన్వీనర్ యాదగిరి, సాక ప్రవీణ్ ,ఎడ్ల రాజు చెన్నప్ప యాదవ్ మాల బాలప్ప, బీజేపీ నాయకులు కొంగరి రాములు ప్రజాపంథా నాయకులు ఎదురింటి నర్సింహులు, కోస్గి భీమేష్, రాములు, పోర్ల నర్సింహులు, హజీ, చేందర్ నాయక్ ,రవి నాయక్ , సాలమ్మ, నర్సింగ్ నాయక్, చిన్య నాయక్, నీల్యానాయక్, రాములు నాయక్ , మూల్యా నయాక్, హన్మంతు నాయక్, బాబు నాయక్, శంకర్ నాయక్, పుణ్య నాయక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

చౌకధర దుకాణం ప్రారంభం

నర్వ : మండలంలోని జక్కన్న పల్లి గ్రామంలో నూతనంగా చౌకధర దుకాణాన్ని సర్పంచి కోట్ల నాగిరెడ్డి బుధవారం ప్రారంభించారు. ముందుగా పూజలు నిర్వహించి రిబ్బన్ కట్ చేసి దుకాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ లబ్దిదారులకు అందుబాటులో ఉంటూ నెల నెల సరుకులు క్రమం తప్పకుండా పంపిణీ చేయాలని డీలర్‌కు సూచించారు. జక్కన్నపల్లి గ్రామానికి పర్మనెంట్‌గా కొత్త డీలర్‌ను నియమించినందుకు మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డికి గ్రామస్తులు, బీఆర్ఎస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ మండల యూత్ అధ్యక్షుడు రామన్ గౌడ్, డబ్బా నరసింహ, వాకిటి నరసింహ, నాగరాజు, నరసింహారెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

దొంగను పట్టించిన సెల్‌ఫోన్

ధరూరు : జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మండలం పూడూర్ గ్రామంలో నిన్న అర్ధరాత్రి తెలుగు పరుశరాముడు ఇంట్లో చోరీకి ప్రయత్నం చేశారు. ఇంట్లో శబ్దం అలికిడి కావడంతో ఇంటి యజమాని లేచి చూడగా దొంగ పారిపోయాడు. పారిపోయే క్రమంలో సెల్ పడిపోవడంతో దానిని పోలీసులకుఅందజేసి ఫిర్యాదు చేయడంతో దొంగలు స్థానికులుగా గుర్తించారు. దొంగతనానికి పాల్పడిన వ్యక్తులు ఎంతమందనే విషయం పోలీసు విచారణలో తెలియాల్సి ఉంది.